నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
సోమవారం | మే 20, 2024 | www.navatelangana.com

అసిఫ్‌నహర్ కాలువ పనులను వేగవంతం చేయాలి

నవతెలంగాణ-శాలిగౌరారం

నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలంలోని నాన్‌ఆయకట్టు గ్రామాలైన బైరవునిబండ, తక్కెళ్లపహాడ్, ఆకారం, వల్లాల, పెర్కకొండారం గ్రామాలకు సాగునీరందించే అసిఫ్‌నహర్ కాలువ పనులను వేగవంతం చేయాలని కాంగ్రెస్ మండలఅధ్యక్షులు కందాల సమరంరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్ కోరారు.ఆదివారం మండలంలోని తక్కెళ్లపహాడ్ వద్ద జరుగుతున్న ఆసిఫ్‌నహర్ కాలువ పనులను నాన్ ఆయకట్టు గ్రామాల రైతులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి కందాల సమరంరెడ్డి, అన్నెబోయిన సుధాకర్‌లు పరిశీలించారు.ఎమ్మెల్యే మందుల సామెల్ ఇటీవల ఈ కాలువ నిర్మాణానికి నిధులు మంజూరుతో పాటు కాలువ నిర్మాణంలో భూములు కోల్పోయిన ప్రభుత్వంతో రైతులకు నష్ట పరిహారం కూడా చెల్లించారన్నారు.సంబంధిత కాంట్రాక్టర్ పనులలో ఎటువంటి జాప్యం చేయకుండా సకాలంలో పనులు పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కట్టంగూరు మహేందర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, తిరుపారి మల్లయ్య,షేక్ ఇంతియాజ్, భూపతి అంజయ్య, బండపెల్లి కొమరయ్య, చింత ధనుంజయ్, మాదారం ఎంపీటీసీ నోముల జనార్ధన్,వలిశెట్టి సైదులు, నరిగే నర్సింహ,చెరుకు జానయ్య, పుల్లారి దేవేందర్,దేవరకొండ జయరాజ్, రంగారెడ్డి, సతీష్, మహేష్, నరేష్, గణేష్, పాల్గొన్నారు.

ఆదర్శలో ఇంటర్ ప్రవేశాలకు అడ్మిషన్లు ప్రారంభం

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మండలంలోని తుంగపాడ్ ఆదర్శ పాఠశాలలో ఇంటర్ 2024-25 ఏడాదికి గాను అడ్మిషన్‌లు ప్రారంభమైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సుజాత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన సుమారువందమంది విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం ఉందనీ పేర్కొన్నారు. ఉచితంగా విద్యా, యూనిఫాం తోపాటు బాలికలకు కరాటే శిక్షణ తోపాటు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సైన్స్ ల్యాబ్ క్రీడా ప్రాంగణలు సొంత భవనం కలిగిన పాఠశాలలో అర్హులైన బాలబాలికలు ఈ నెల 31 వరకూ దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

ప్రజల హక్కులు,సమస్యలు పరిష్కరించాలని కృషి చేసిన త్యాగధనుడు సుందరయ్య

- సుందరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శం
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి



నల్లగొండటౌన్..

నవతెలంగాణ-నల్లగొండటౌన్

దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత,తెలంగాణ సాయుధ పోరాట యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషిచేసిన త్యాగధనుడని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు.ఆదివారం నల్లగొండ పట్టణంలోని ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సుందరయ్య చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భూమి కోసం,భుక్తి కోసం,పేద ప్రజల విముక్తి కోసం తెలంగాణ ప్రాంతంలో జరిగిన సాయుధ రైతాంగ సాయుధ పోరాటంలో పుచ్చలపల్లి సుందరయ్య అగ్రభాగాన ఉండి సాయుధ పోరాటాన్ని నడిపారని తెలిపారు.వందలాది ఎకరాలు కలిగిన భూస్వామ్య కుటుంబంలో పుట్టిన సుందరయ్య ప్రజల కోసం తనకు వారసత్వంగా వచ్చిన వందలాది ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచి ఇచ్చి, జీవితాంతం నిరాడంబర జీవితాన్ని గడిపారని కొనియాడారు.1934వ సంవత్సరంలో తన సొంత గ్రామం నెల్లూరు జిల్లా కొవ్వూరు తాలూకా అలగానిపాడులో వ్యవసాయ కార్మిక సంఘం స్థాపించి,వ్యవసాయ కార్మికుల హక్కుల కోసం ఉద్యమాన్ని నడిపిన మహా యోధుడు


నల్గొండ కలెక్టరేట్..

సుందరయ్య అన్నారు.పార్లమెంటుకు,శాసనసభకు సైకిల్ పై వెళ్లేవారన్నారు.సమాజమే నా పిల్లలు అనుకుని తాను కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకుని, అందరికీ ఆదర్శంగా నిలిచారని ఆయన సేవలను గుర్తు చేశారు.చట్టసభలకు వన్నెతెచ్చిన మహానేత అన్నారు.పార్లమెంట్, అసెంబ్లీలో ప్రజా సమస్యలపై పాలకులను నిలదీస్తూ,ఆదర్శ నేతగా ఉంటూ,ప్రతిపక్ష, అధికార పక్ష నేతల మన్ననలు పొందారన్నారు. నేడు ఎంతోమంది రాజకీయ నాయకులు తమ వ్యక్తిగత స్వార్థంకోసం పనిచేస్తున్నారని,విలువలను మరిచి అక్రమసంపాదనకు, పదవి వ్యామోహంతో డబ్బు కోసం పార్టీలు మార్చి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని తెలిపారు.నేటి యువత సుందరయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నారి ఐలయ్య, సయ్యద్‌హషం, పాలడుగు నాగార్జున, ప్రభావతి, ఎండి సలీం, పుచ్చకాయల నర్సిరెడ్డి, దండెంపల్లి సత్తయ్య, తుమ్మలపద్మ, దండెంపల్లి సరోజ, భూతం అరుణకుమారి, మన్నెంభిక్షం, బొల్లు రవీంద్రకుమార్, గాదెనర్సింహ, సల్లోజు సైదాచారి తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా నీతి, నిజాయితీకి , నిరాడంబరతకు మారుపేరైన పుచ్చలపల్లి సుందరయ్య జీవితం నేటి సమాజానికి, యువతరానికి ఎంతో అవసరమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగునాగార్జున అన్నారు.నల్లగొండ మండలంలోని కొత్తపల్లి, అనంతారం, కంచనపల్లి, గ్రామాల్లో సీపీఐ(ఎం) జెండాలను ఆవిష్కరించారు. అనంతారం గ్రామంలో పాలడుగు నాగార్జున ,కొత్తపల్లి గ్రామంలో పబ్బిళ్ళ ఎల్లయ్య కంచనపల్లి గ్రామంలో భారతమ్మ జెండాలు ఎగరవేశారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ నేటి బూర్జువా పెట్టుబడిదారీ పాలకుల రాజ్యంలో కమ్యూనిస్టుల అవసరం ఎంతో ఉందన్నారు. కమ్యూనిస్టులు మాత్రమే ఈ దేశాన్ని సక్రమమైన మార్గంలో నడుపుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీసభ్యులు మానుపాటిఎల్లయ్య, బొల్లోజు భారతమ్మ, గ్రామ కార్యదర్శులు రుద్రాక్ష రాములు,పాపయ్యచారి, వెంకటయ్య, భాగ్యమ్మ, లక్ష్మమ్మ నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆశాజ్యోతి పుచ్చలపల్లి సుందరయ్య

నల్గొండ కలెక్టరేట్: పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, వ్యవసాయ కార్మిక సంఘం వ్యవస్థాపకులు పుచ్చలపల్లి సుందరయ్య అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండెంపల్లి సరోజ అన్నారు.నల్లగొండ పట్టణంలోని 11వ వార్డు కతాలగూడెంలో ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సరోజ మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం హర్నిశలు పాటుపడుతూ, తాను నమ్మిన సిద్ధాంతాలకు చివరి వరకు కట్టుబడ్డ మహనీయుడు సుందరయ్య అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, ఐద్వా పట్టణకార్యదర్శి భూతం అరుణ, సభ్యులు దండెంపల్లి మారయ్య, యాదయ్య, పల్లె నగేష్, దూదిమెట్ల వెంకన్న, పామునగుండ్ల కలమ్మ, రాజు, పొదిలివెంకన్న, ఆంజనేయులు, జ్యోతి, లింగమ్మ, సునీత, నర్సింహ, లింగయ్య, మల్లమ్మ, మాధవి, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా దేశంలో దోపిడీ, పీడన, వివక్ష లేని సమ సమాజ నిర్మాణం కోసం అహర్నిశలు కృషి చేసన మహా నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య అని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి. సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య అన్నారు. పట్టణంలోని గొల్లగూడ శ్రీ సుందరయ్య సెంట్రింగ్ సొసైటీ (సీఐటీయూ) కార్యాలయంలో పుచ్చలపల్లి


మిర్యాలగూడ...

సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నర్సింహ, సలివోజు సైదాచారి, శ్రీ సుందరయ్య సెంట్రింగ్ సొసైటీ అధ్యక్షులు బచ్చలకూరిగురువయ్య, కార్యదర్శి దేవరంపల్లి వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షులు పాక లింగయ్య, తాపీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సాగర్ల మల్లయ్య, ఉపాధ్యక్షులు ఉంగరాల సైదులు, కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొల్లు రవీంద్రకుమార్, మన్నె శంకర్,నోముల యాదయ్య, రాచకొండ రి, సోమనబోయిన యాదయ్య, దాసోజు ప్రభు చారి శ్రీనివాసాచారి, సోమయ్యచారి, రామచంద్రు, వెంకన్న, నర్సింహ, మల్లేశ్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

దక్షిణ భారతదేశానికి ఆదర్శ నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య అని సీపీఐ(ఎం) తిప్పర్తి మండల కార్యదర్శి మన్నెం భిక్షం, సీఐటీయూ తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్ అన్నారు. తిప్పర్తి సీపీఐ(ఎం) కార్యాలయంలో అయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని



చండూరు...

గణేష్, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు అకటి లింగయ్య, పోకల శశిధర్, జంజరాల ఉమా, కోట్ల గోవర్ధన్‌రెడ్డి, కాసాని సత్తయ్య పోకల ఝాన్సీ, యల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నిరంతరం ప్రజల కోసం పనిచేసేది కమ్యూనిస్టులు

చిట్యాలటౌన్ : పదవి ఉన్నా,లేకపోయినా నిరంతరం ప్రజల కోసం పని చేసే వారు కమ్యూనిస్టులేనని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి అన్నారు.చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలో పుచ్చలపల్లి సుందరయ్య వర్థంతి సందర్భంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మేడే ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను మోడీ ప్రభుత్వం కాలరాస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయకుండా రోజుకు పన్నెండు గంటల పని కల్పించే చర్యలు చేపట్టారని విమర్శించారు. సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి, సామాన్య ప్రజలకు పాలక పక్షాలు ఇబ్బందులు పెడుతున్నాయని విమర్శించారు.ముందుగా గ్రామంలో కోలాటం, డప్పు వాయిద్యాలతో మహిళలు ఎర్రజెండాలు చేతబట్టి ర్యాలీ నిర్వహించారు.నాయకులు తుమ్మల వీరారెడ్డి, పామనుగుండ్ల అచ్చాలు పార్టీ జెండాలను ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో ఆపార్టీ జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య,మల్లం మహేష్, రూరల్ మండలకార్యదర్శి అరూరి శ్రీను, గ్రామశాఖ కార్యదర్శి కోనేటి రాములు,సహాయ కార్యదర్శి లోడే విష్ణుమూర్తి,


చిట్యాలటౌన్...

నాయకులు ఆవుల మల్లయ్య,రూపని ఇద్దయ్య, హన్మయ్య, లింగయ్య, భిక్షం, నర్సింహ, యాదయ్య, వెంకటేశ్వర్లు,విజయ, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.


కట్టంగూర్...

అదేవిధంగా పీడిత ప్రజల విముక్తి కోసం జీవితాన్ని త్యాగం చేసిన అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య ఆదర్శ పాయుడని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి అన్నారు.చిట్యాల పట్టణ కేంద్రంలోని మేకల లింగయ్య స్మారక భవనంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సుందరయ్య వర్ధంతి సభ నిర్వహించారు.ఈ సందర్భంగా వీరారెడ్డి సుందరయ్య చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య,మల్లంమహేష్, రూరల్ మండలకార్యదర్శి అరూరి శ్రీను, మండల నాయకులు శీలా రాజయ్య, కత్తుల లింగస్వామి, ఐతరాజు నర్సింహ, అక్కెనపల్లి నాగయ్య, ఐతరాజు యాదయ్య, గుడిసె లక్ష్మినారాయణ, వివిధ ప్రజాసంఘాల నాయకులు ఏళ్ల మారయ్య, కడగంచి నర్సింహ, జోగు లక్ష్మయ్య, చంద్రమౌళి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతిని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో నిర్వహించారు . ముందుగా ఆయన చిత్రపటానికి సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు బొంతల చంద్రారెడ్డి,సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్,మండల కార్యదర్శి ఆరూరి శ్రీనులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య పేద ప్రజల కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించిన మహనీయుడన్నారు.ఒకవైపు పోరాటాలు నిర్వహిస్తూనే గ్రంధాలయాలను వయోజన విద్యా కేంద్రాలను ఏర్పాటు చేశారన్నారు. పార్లమెంట్‌కు,శాసనసభకు సైకిల్‌పై వెళ్లి సాధారణ జీవితం గడిపారన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు నెలికంటి నర్సింహ, ఎంపీటీసీ దేశబోయిన స్వరూప, సీపీఐ(ఎం) నాయకులు పందినరేష్,అరూరి శంభయ్య, సుర్కంటి రాంరెడ్డి, దేశబోయిన నర్సింహ,సుర్కంటి బుచ్చిరెడ్డి, పోలగోని సత్తయ్య,ఆరూరి దుర్గయ్య, ఏరుకొండ బసవయ్య, చిరగోని


హాలియా...

లింగయ్య, పాపిరెడ్డి, గడ్డంనర్సిరెడ్డి, గోలి నర్సింహ, సైదులు పాల్గొన్నారు.

చండూరు : గట్టుప్పల్ మండలకేంద్రంలో సీపీఐఎం గట్టుపల్‌టౌన్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా మేడే, సుందరయ్య వర్ధంతి కార్యక్రమలు నిర్వహించారు. ఈ మేడే పతాకాన్ని ఎండి రబ్బాని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో టౌన్ శాఖ కార్యదర్శిలు కర్నాటి సుధాకర్ ఖమ్మం రాములు నాయకులు నాయకులు కర్నాటి తుకారం, పెదగాని నరసింహ, కక్కునూరు నగేష్, పసుపుల చెన్నయ్య, కర్నాటి యాదయ్య, ముసుకు బుచ్చిరెడ్డి, నల్లవెల్లి బిక్షం, కిన్నెర బిక్షమయ్య, దుబ్బాక శంకరయ్య, రాములు, మొద్దు గాలయ్య, కురుమూర్తి అబ్బయ్య కుండే నరసింహ, బొబ్బల చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా జీవితమంతా ప్రజాసేవకే అంకితం చేసిన త్యాగధనుడు పుచ్చలపల్లి సుందరయ్య అని సీపీఐ(ఎం) చండూరు మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయగౌడ్ అన్నారు. మండలపరిధిలోని నేర్మట గ్రామంలో పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు అంతిరెడ్డి,నాయకులు ఈరగట్లస్వామి, ఈరటి వెంకన్న, సోనగోనిగణేష్, కొత్తపల్లి వెంకన్న, బొమ్మరగోని యాదయ్య,యాదయ్య,ఓర్సు రాములు, యాదయ్యతదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్: మండలకేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాల యంలో సుందరయ్య చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి పెంజర్ల సైదులు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పీఎస్ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మాద సైదులు, సీపీఐఎం మండల కమిటీ సభ్యులు జాలరమేష్, కట్ట బక్కయ్య, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి ముసుకు రవీందర్,సైదులు,నర్సింహ్మా,వెంకన్న పాల్గొన్నారు.


నార్కట్‌పల్లి...

మునుగోడు: పుచ్చలపల్లి సుందరయ్య ఉద్యమ స్ఫూర్తిని పొంది హక్కుల సాధన కోసం నేటి సమాజం ఉద్యమాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం అన్నారు.మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం0 మండల కమిటీ సభ్యులు యాస రాణి శ్రీను, వేముల లింగస్వామి, యాట యాదయ్య, జీడిమడ్ల నరేష్, యాటరాజు, ఎండి సిద్దిక్, యాసరాణిశివ, యాట శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.


మునుగోడు...

నార్కట్‌పల్లి : పుచ్చలపల్లి సుందరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శమని సీపీఐఎం మండల కార్యదర్శి చెరుకు పెద్దులు పేర్కొన్నారు. మండలకేంద్రంలోపుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా సీపీఐ(ఎం) కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు చింతపల్లి బయన్న, కొప్పు శ్రవణ్‌గౌడ్, జాలయాదమ్మ, అర్ధం శ్రీనివాస్, ఆమనగంటి నరేష్, గోపి, తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : పోరాటం, సేవా తత్వం, త్యాగాలతో కూడిన సుందరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల పేర్కొన్నారు. స్థానిక నర్రారాఘవరెడ్డి భవనంలో సుందరయ్య 39వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన జీవితమంతా ప్రజాసేవకే అంకితం చేసిన ధన్యజీవి సుందరయ్య అని కొనియాడారు. సమాజంలో మార్పు రావాలంటే అది మొదట మన నుండి రావాలని తనకు తండ్రి నుండి సంక్రమించిన యావదాస్తిని ప్రజలకు పంచి పెట్టారన్నారు.వ్యవసాయ కూలీల పెంపు కోసం జరిగిన పోరాటం తన ఇంటి నుంచి ప్రారంభించిన త్యాగశిలి సుందరయ్య అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల, పట్టణ కార్యదర్శులు రాచకొండ వెంకట్‌గౌడ్, వంటెపాక వెంకటేశ్వర్లు, నాయకులు బి.ప్రకాష్‌రావు, ఆకుల భాస్కర్, వంటెపాక కృష్ణ, కొప్పుల అంజయ్య, లగిశెట్టి శ్రీనివాస్, మర్రి బక్కయ్య, ఏర్పుల రాజేశ్వర్, బిక్షం రెడ్డి, పరమేష్, లక్ష్మణరావు, జి.బుచ్చిరాములు, ఏ. సుధీర్, వి.జమదగ్ని, లక్ష్మయ్య పాల్గొన్నారు.


నకిరేకల్...

మిర్యాలగూడ : పేదల కోసం నిరంతరం పోరాడిన పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను సాధించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు. ఆదివారం సుందరయ్య 39 వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలో సీపీఐ(ఎం) కార్యాలయం నుండి రాజీవ్ చౌక్ మీదుగా ఈదులగూడెం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈదులగూడెం వద్ద ఉన్న సుందరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దనిత కుటుంబంలో పుట్టినప్పటికీ పీడిత ప్రజల కోసం నిరంతరం పోరాడారని చెప్పారు. దున్నే వాడికి భూమి ఇవ్వాలని అనేక ఉద్యమాలు జరిపారని చెప్పారు. ఆయన చేసిన పోరాటాలు ప్రపంచానికి స్ఫూర్తిదాయకంగా నిలిచాయని తెలిపారు ఆయన చూపిన మార్గాన్ని నేటి కార్యకర్తలు నడుచుకోవాలని ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు జగదీష్ చంద్ర, రవి నాయక్ డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, భవాండ్ల పాండు, రాగిరెడ్డి మంగా రెడ్డి, పరశురాములు, శశిధర్ రెడ్డి, వరలక్ష్మి తిరుపతి రామ్మూర్తి, ఎండి అంజద్, ఆయూబ్, సీతారాములు,, వినోద్ నాయక్ సత్యనారాయణ రావు,రొంది శ్రీనివాస్, సైదులు, అరుణ, పులమ్మా పాల్గొన్నారు.

నాంపల్లి: పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సంద్భంగా ఆదివారం మండల కేంద్రంలో సీఐటీయూ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య ఆయన జీవించిన కాలమంతా సమాజానికి మార్గదర్శకంగా నిలిచారని అన్నారు. నాటి కాలంలో రాజకీయాల్లో ఒక కొత్త మార్గాన్ని చూపి తన సొంత భూమిని పేదలకు పంచి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన ఏకైక వ్యక్తి పుచ్చలపల్లి సుందరయ్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సభ్యులు కర్నె వెంకన్న కప్పెర లక్ష్మయ్య, గాదెపాక మధు, బచ్చనబోయిన వెంకటయ్య, మల్లెబోయిన సైదులు, తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ: సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆదివారం పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సుందరయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. మండల కార్యదర్శి నల్ల వెంకటయ్య మాట్లాడుతూ తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట వీరుడు, స్వాతంత్ర్య సమర యోధుడు. కమ్యూనిస్టు గాంధీగా పేరొందిన సుందరయ్య కొనియాడారు. పాతాలు, ఈ



నాంపల్లి...

కార్యక్రమంలో మండల నాయకులు బిజిలి లింగయ్య,వై,యాదగిరి,నల్లా శ్రీను,బుడిగ వెంకటేష్, అక్బల్, ఎండీ రహీం తదితరులు పాల్గొన్నారు.

హాలియా: ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని హాలియాలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కున్‌రెడ్డి నాగిరెడ్డి మాట్లాడుతూ అణగారిన అట్టడుగు వర్గాల ప్రజల కోసం అనేకమైన పోరాటాలు ఉద్యమాలు చేసి పేదలకు ఎన్నో భూములు పేదల కోసం దానం చేసి మహోన్నత ప్రఖ్యాతి గాంచిన మహోన్నతమైన వ్యక్తి అప్పట్లోనే పార్లమెంట్ సభ్యుడు గా ఉండి పార్లమెంట్ కి కూడా సైకిల్ మీద వెళ్లి ప్రజల గొంతుకగా ఉంటూ అనునిత్యం ప్రజల సమస్యల పై ఎన్నో విప్లవ పోరాటాలు చేసిన వ్యక్తి, నాటి యువత కి ఎంతో ఆదర్శమైన వ్యక్తి నీ స్మరిస్తూ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కత్తి శ్రీనివాస్ రెడ్డి, ఐద్వ జిల్లా సహాయ కార్యదర్శి కారం పుడి ధనమ్మ , పెద్దవూర సీఐటీయూ నాయకులు షేక్ బషీర్, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు రెబెల్లి వెంకటేశం, భవన నిర్మాణ అధ్యక్షులు సురేష్ ఉపాధ్యక్షులు వెంకటయ్య, షేక్ కాశీం, ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు కోరే రమేష్, నాయకులు వర్షిత్ తదితరులు పాల్గొన్నారు.

యశ్వంత్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి: ఐద్వా

నవతెలంగాణ-మిర్యాలగూడ

దళిత మైనర్ ఆత్మహత్యకు కారణమైన యశ్వంత్‌పై కఠినచర్య తీసుకోవాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలే బోయిన వరలక్ష్మి డిమాండ్ చేశారు. బాధిత బాలిక కుటుంబ సభ్యులను ఆదివారం మండలంలోని ఉట్లపల్లి గ్రామంలోని వారింట్లో పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మిర్యాలగూడ మండలం తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన దేశబోయిన యశ్వంత్ క్లాస్ మెంట్ అయిన దళిత మైనర్ బాలిక విగతను శుక్రవారం ఉట్లపల్లి గ్రామానికి చెందిన అమ్మాయి ఇంట్లో అక్రమంగా జొరబడి కొట్టి హింసించి అవమానపరిచి అమ్మాయి సెల్‌ఫోన్ గుంజుకుని వెళ్లడంతో అవమానం భరించలేక ఉరి పెట్టుకొని ఆత్మహత్య చేసుకున్నదని పేర్కొన్నారు. ఆత్మహత్యకు కారణమైన యశ్వంత్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని రిమాండ్ చేశారు. మహిళల పైన దాడులు దౌర్జన్యాలు అధికమయ్యాయని అన్నారు. అమ్మాయి మృతికి కారణమైన యశ్వంత్ పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం, హత్య నేరం నమోదు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. ఈ ఘటనపై సామాగ్రా విచారణ చేయాలని బాధ్యులు ఇంకా ఎవరైనా ఉన్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకురాలు



గాదే పద్మ మిర్యాలగూడ మండల కార్యదర్శి హుస్సేన కౌసల్య, ఒగోటి పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

జూన్ 8 వరకు ప్రజావాణి రద్దు

- కలెక్టర్ హరిచందన దాసరి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ముగిసినప్పటికీ జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున జూన్ 8 వరకు ప్రజావాణి కార్యక్రమం ఉండదని కలెక్టర్ దాసరి హరిచందన ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు, అలాగే వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ వంటి కారణాలవల్ల కేంద్ర ఎన్నికల సంఘం జూన్ 8 వరకు నల్గొండ జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని విధించినందున జూన్ 8 వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం లేదని ఆమె స్పష్టం చేశారు. అందువల్ల జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించి ప్రతి సోమవారం ఫిర్యాదులు సమర్పించేందుకు నల్గొండ జిల్లా కేంద్రానికి రావద్దని ఆమె విజ్ఞప్తి చేశారు.

నేడు కాంగ్రెస్ నియోజకవర్గ సమావేశం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమావేశం సోమవారం ఉదయం 9 గంటలకు నల్గొండ పట్టణంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏమ్మెల్సీ ఎన్నికలో భాగంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాల మేరకు ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.సమావేశానికి మున్సిపల్ చైర్మెన్,వైస్‌చైర్మెన్, మార్కెట్ కమిటీ చైర్మెన్, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు,మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ వార్డు ఇన్‌చార్జిలు,మాజీ సర్పంచులు,పార్టీ మండల అధ్యక్షులు,యూవజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు, ముఖ్య నాయకులంతా పాల్గొనాలని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
సూర్యాపేట
సోమవారం మే 20, 2024 www.navatelangana.com

సీపీఐ(ఎం)లో చేరిక

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్



సూర్యాపేట మండలపరిధిలోని రామచంద్రాపురం గ్రామంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి నిర్వహించారు.సభకు గ్రామ శాఖ కార్యదర్శి జలగం సత్తయ్య అధ్యక్షత వహించారు. సుందరయ్య చిత్రపటానికి ఆ పార్టీ సీనియర్ నాయకులు పోదిల అంజయ్య పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్, ఇతర పార్టీల కార్యకర్తలు సీపీఐ(ఎం)లో చేరారు. పార్టీలో చేరిన వారికి మండల కార్యదర్శి మారం చంద్రారెడ్డి పార్టీ శాలువాలు కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా సీనియర్ నాయకులు చెరుకు సత్యం మాట్లాడుతూ.. పార్టీలో చేరిన కార్యకర్తలకు అభినందనలు తెలుపుతూ ఏనాటికైనా దేశానికి పేద ప్రజలకు తమ పార్టీ రక్షణగా ఉటుందన్నారు. సుందరయ్య త్యాగచరిత్రను వివరించారు.పార్టీలో చేరిన వారిలో జడ వెంకన్న, చెరుకు శ్రీరాములు, చెరుకురాములు, చెరుకు లక్ష్మయ్య, బత్తిని వెంకన్న, చెవుగాని పుల్లయ్య తదితరులు ఉన్నారు.

మాస్ లైన్ పార్టీలో గుండగాని వెంకన్న చేరిక

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

తూర్పుగూడానికి చెందిన గుండగాని వెంకన్న సూర్యాపేట మాస్‌లైన్ పార్టీ జిల్లా కార్యాలయం విక్రమ్‌భవన్‌లో పార్టీలో చేరారు.ఆదివారం వీరికి జిల్లా కార్యదర్శి కొత్తపల్లిశివకుమార్ మాస్‌లైన్ కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వెంకన్న గతంలో చారుమజుందార్ లింపియో పార్టీలో పనిచేశారన్నారు.ప్రస్తుత పరిస్థితులలో ఆ పార్టీ విధివిధానాలు ప్రజలకు ఏమాత్రం ఉపయోగపడేవి కావని తెలిసి మాస్ లైన్ పార్టీ చేస్తున్న ప్రజా పోరాటాలను చూసి పార్టీలో చేరారన్నారు.ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి ఎర్ర అఖిల్, జిల్లా నాయకులు పేర్ల నాగన్న, డివిజన్ నాయకులు ఎస్‌కె.సయ్యద్, పిడమర్తి లింగన్న, పీడీఎస్‌యూ నాయకులు బన్ని పాల్గొన్నారు.



ఆదర్శనేత పుచ్చలపల్లి సుందరయ్య

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లులక్ష్మీ

నవతెలంగాణ-సూర్యాపేట

స్వాతంత్ర్య సమరయోధులు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు పుచ్చలపల్లి సుందరయ్య జీవితం ఆదర్శమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మీ అన్నారు. ఆదివారం స్థానిక మల్లు వెంకటనర్సింహారెడ్డిభవన్‌లో పీడిత, ప్రజల ప్రియతమ నేత పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య జీవితం ఎందరికో ఆదర్శప్రాయమని కొనియాడారు. సుందరయ్య భూస్వామ్య కుటుంబంలో పుట్టి కూడా చిన్ననాటి నుండే అంటరానితనం , కుల వివక్ష , అసమానతలను సహించేవారుకాదని, కుల వ్యవస్థను మార్చాలన్న ఆయన తల్లిదండ్రులు పెట్టిన సుందరరామిరెడ్డి అనే పేరుకు కులసూచికగా ఉన్న పేరును సుందరయ్యగా మార్చుకున్న గొప్ప సామాజిక స్పృహ కలిగిన నాయకులన్నారు.అసమానతలను తొలగించాలని ఆయన తనకు వచ్చిన భూమిని పేద ప్రజలకు పంచిపెట్టారన్నారు.సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ వర్ధంతి సభలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, కోటగోపి, జిల్లా కమిటీ సభ్యులు ఎలుగూరి గోవింద్, మేకనబోయిన శేఖర్, దండా వెంకట్‌రెడ్డి, వేల్పుల వెంకన్న, వీరబోయిన రవి, కొప్పుల రజిత, చిన్నపంగ నర్సయ్య, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బానోతు వినోద్‌నాయక్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు, వివిధ ప్రజాసంఘాల నాయకులు అర్వపల్లి లింగయ్య, మందడి రాంరెడ్డి, కామల్ల లింగయ్య, దండ శ్రీనివాస్‌రెడ్డి,నారాయణ వీరారెడ్డి, నాగిరెడ్డి శేఖర్ రెడ్డి, గుండాల పుల్లయ్య, బోళ్ల నాగేందర్‌రెడ్డి, రెడ్డి మోహన్‌రెడ్డి, బొమ్మిడి లక్ష్మీనారాయణ, తీగల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు: పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను ప్రతి ఒక్కరూ పుణికిపుచ్చుకోవాలని సీపీఐ(ఎం)



ఆత్మకూర్ఎస్‌లో..



చిలుకూరులో..

మండల కార్యదర్శి నాగాటి రాములు అన్నారు.ఆదివారం మండలంలోని కొండాపురం గ్రామంలో పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జె.నర్సింహారావు, బత్తిని వెంకటయ్య, నారసాని వెంకటేశ్వర్లు,లింగయ్య, బుడిగం రామారావు, యాదాల వీరస్వామి, కత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

మునగాల: దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పుచ్చలపల్లి సుందరయ్య 39 వ వర్ధంతిని ఆదివారం మునగాల, కొక్కిరేణి, కలకోవలో నిర్వహించారు.ఈ సందర్భంగా



మునగాలలో..

పార్టీ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.సుందరయ్య సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు,జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి,సీనియర్ నాయకులు బుర్రి శ్రీరాములు, మండల కార్యదర్శి చందా చంద్రయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు వీరబోయిన వెంకన్న, బచ్చలకూర స్వరాజ్యం, దేశిరెడ్డి స్టాలిన్‌రెడ్డి, మండల వెంకటాద్రి, దేవరం శ్రీనివాసరెడ్డి, నందిగామ సైదులు, కృష్ణారెడ్డి,ఉపేందర్,రామకృష్ణారెడ్డి, గురవయ్యపిచ్చయ్య, వెంకట కోటమ్మ, డీవైఎఫ్ఐ నాయకులు గడ్డం వినోద్, శాంతి, దేవరం శ్యామ్‌సుందర్‌రెడ్డి, కోదాటి రామచంద్రు, పాల్గొన్నారు.

నూతనకల్: పుచ్చలపల్లి సుందరయ్య ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి కోరారు.మండలపరిధిలోని చిల్పకుంట్లలో నిర్వహించిన సుందరయ్యవర్ధంతి వేడుకలో పాల్గొని చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో



సూర్యాపేటలో...

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి, మండల నాయకులు తొట్ల లింగయ్య బాణాల విజయరెడ్డి,గుణగంటి లింగయ్య, బాణాల శివారెడ్డి,తొట్ల శ్రీను ,ఎల్లావుల నరేష్, తొట్ల మహేష్,దాసరి వీరయ్య, తొట్ల నరేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరుఎస్ : మండలకేంద్రంలో పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి నిర్వహించారు.సుందరయ్య చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దండ వెంకట్‌రెడ్డి, మండలకార్యదర్శి అవిరెఅప్పయ్య, మండల కమిటీ సభ్యులు బెల్లంకొండవెంకటేశ్వర్లు, సోమిరెడ్డి దామోదర్‌రెడ్డి, యాతాకుల మల్లయ్య, ములకలపల్లి సైదులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌టౌన్: దక్షిణ భారతదేశానికి ఆదర్శ నాయకుడు సుందరయ్య అని సీపీఐఎం జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట్‌రెడ్డి అన్నారు.హుజూర్‌నగర్ పట్టణంలోని అమరవీరుల భవనంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించి మాట్లాడారు.పీడిత జన బాంధవుడు,



మోతెలో..

ప్రజల మనిషి, నిరాడంబర జీవితం గడిపిన నాయకుడు తెలంగాణ విప్లవ యోధుడు,కార్మిక వర్గ పక్షపాతి పుచ్చలపల్లి సుందరయ్య అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను ,మండల కార్యదర్శి హుస్సేన్ మేళ్లచెరువుమండలం కార్యదర్శి వట్టెపు సైదులు పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు జక్కుల వెంకటేశ్వర్లు, రేపాకుల మురళి, యోనా, చిన్నం వీరమల్లు, మీసాల వీరబాబు ,తురక వీరయ్య పాశం వెంకటనారాయణ, పాశం వీరబాబు వెంకట్ రెడ్డి, పర్వతాలు, వీరస్వామి ,మహిళా నాయకురాలు బత్తిని అక్కమ్మ, దాసరి సుభద్ర,మిన్నమ్మ , బండి,గోపి, పంగా వెంకట్, హబీబ్, తదితరులు పాల్గొన్నారు.

మోతె: పీడిత ప్రజల ప్రియతమనేత పుచ్చలపల్లి సుందరయ్య జీవితం ఆదర్శనీయము స్ఫూర్తిదాయకమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు.స్థానిక కార్యాలయంలో ఆయన 39 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళు



నేరేడుచర్లలో..

లర్పించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ముల్కూరు గోపాల్‌రెడ్డి,మండల కమిటీ సభ్యులు జీఎస్‌కే, పోతయ్య, చర్లపల్లి మల్లయ్య, కె.సత్యనారాయణ, దోసపాటి శ్రీను, గురజాలవెంకన్న, ఇండ్లవెంకన్న, ఎడమపద్మ,గురజాల చిన్నవెంకన్న పాల్గొన్నారు.

నేరేడుచర్ల: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు, దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, సీపీఐ(ఎం) అగ్ర నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతిని నేరేడుచర్ల పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లిశేఖర్‌రావు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జోహార్లర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నెల్లూరు జిల్లా అలగానిపాడు గ్రామంలో భూస్వామ్య కుటుంబంలో జన్మించిన సుందరయ్య చిన్న తనంలోనే కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేసి, వ్యవసాయ కూలీల పక్షాన నిలబడి 1934వ సంవత్సరంలో వ్యవసాయ కార్మిక సంఘాన్ని స్థాపించారన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, ఆనిగంటి మీనయ్య, నీలా రామ్మూర్తి, మొగిలిచర్ల రుద్రమ్మ, పాతూరు శ్రీనివాసరావు, కొండలింగయ్య, తాడోజు శ్రీను, జొన్నలగడ్డ వెంకన్న, గుర్రంఏసు, నన్నెపంగ ముసలయ్య,కోదాటి సైదులు పాల్గొన్నారు.

మండలంలోని పెంచికల్‌దిన్న గ్రామం సీపీఐ(ఎం)కార్యాలయంలో పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండలకార్యదర్శి సిరికొండ శ్రీను, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వరరావు, అల్వాల శ్రీధర్,నందమూరిబాబురావు, బొప్పనివిలోచనారాణి, సుంకరవెంకటేశ్వరరావు, అరిబండి ప్రసాద్ రావు, వల్లంశెట్ల నారాయణ, వల్లంశెట్ల కోటేశ్వరరావు, కందుల చంద్రయ్య, వల్లంశెట్లమట్టపల్లిరావు, బత్తిని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండలపరిధిలోని ఎమ్మెస్ భవనంలో, కీతవారిగూడెం, వెలిదండ గ్రామాలలో పుచ్చలపల్లి సుందరయ్య గారి 39 వ వర్ధంతి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎస్‌కె.యాకుబ్, తుమ్మల సైదయ్య జుట్టుకొండ వెంకటేశ్వర్లు,యానాలసోమయ్య, బొల్లెపల్లి శ్రీనివాస్,సుందరి సత్యనారాయణ, జుట్టుకొండ మట్టయ్య ,వెంకటేశ్, సైదులు, వెంకన్న, నారాయణ,నాగరాజు, వెంకన్న, పెండెం ధనమూర్తి,జుట్టుకొండ వెంకన్న,రమేశ్, బంగారు రాజేష్, కాశయ్య,మాజీ ఎంపీటీసీ యానాల సుశీల సత్యనారాయణ, భిక్షమయ్య, మల్లేష్,శేఖర్, రామారావు,గోపి, వీరయ్య ,సంతోష్, కుర్షిత్, నాగమణి, మట్టయ్య రాములు, రమణ, అరవింద్, తదిరులు పాల్గొన్నారు.

మఠంపల్లి : మండలకేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో సుందరయ్య చిత్రపటానికి సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు భూక్యాపాండు, మండలకార్యదర్శి మాలోతు బాలునాయక్,సీనియర్‌నాయకులు ఎస్.జగన్మోహన్‌రెడ్డి, మండలకమిటీసభ్యులు సయ్యద్‌రన్‌మియా,కె.వెంకట్‌రెడ్డి, పొడిచెట్టి రాము, కంటు కోటయ్య, బి.శంభయ్య, డి.హరి,భిక్షం, వెంకట్‌రెడ్డి, వెంకటయ్య పాల్గొన్నారు.

నిరాడంబరుడు సుందరయ్య

నల్గొండడెస్క్: నేటి తరానికి ఆదర్శప్రాయుడు, నిరాడంబరుడు పుచ్చలపల్లి సుందరయ్య అని సీపీఐ(ఎం) మేళ్లచెర్వు మండల కార్యదర్శి వట్టెపు సైదులు కొనియాడారు.మేళ్లచెరువు మండలకేంద్రంలో సుందరయ్య 39వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సైదులు పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా



గరిడేపల్లిలో...





హుజూర్‌నగర్‌లో...

ఆయన మాట్లాడుతూ బిజెపి ని దేశంలో అడ్డుకునేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలని కోరారు.అదే సుందరయ్యకి మనమిచ్చే నివాళి అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) ప్రజాసంఘాల మండల నాయకులు.



నూతనకల్‌లో..

గుండు సైదులు,బద్దుల సైదులు, ఆదినారాయణ,ఎం.అశోక్, నర్సింహారావు,జగన్, శ్రీను, సామేలు, దుర్గయ్య, నరేష్. జాని, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం

నవతెలంగాణ-సూర్యాపేట

మొదటిసారి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ జెండా ఎగరవేస్తామని నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు.ఆదివారం స్థానిక సుమంగళి ఫంక్షన్‌హాల్‌లో జరిగిన శాసనమండలి పట్టభద్రుల ఎన్నికల సమావేశంలో వారు మాట్లాడారు.పదేండ్లకాలంలో ప్రజలను హింసిస్తున్న ప్రభుత్వ పాలకులపై కొట్లాడి ప్రభుత్వాన్ని గద్దరించే వరకు పోరాడిన వ్యక్తిని అని అన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతిసారి మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి నా వెన్ను తట్టి నిలిచారన్నారు.ఇప్పుడు జరిగేది మేధావుల ఎన్నిక కాబట్టి రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లు రద్దు చేసే పార్టీ వాళ్లు వస్తున్నారని,మరోపక్క అదే పార్టీకి సపోర్ట్ చేసే పార్టీ వాళ్ళు వస్తున్నారని తస్మాన్ జాగ్రత్త అలాంటి వాళ్లకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఇండియా కూటమి భారత రాజ్యాంగాన్ని, పేద ప్రజలను రక్షించే కూటమి సూర్యాపేటలో వార్ వన్‌సైడ్ మాత్రమే ఉండాలని కోరారు.కేసీఆర్ మీద ప్రజల కోసం కొట్లాడితే నా కుటుంబాన్ని చిత్రహింసలకు గురిచేశారన్నారు.ఈరోజు అదే పరిస్థితి కేసీఆర్ కూతురుకు రాలేదా అని హెచ్చరించారు.ఇదే సూర్యాపేటలో మంత్రి రెండు డీసీఎంలలో



జనాల్ని పంపించి నా ఆఫీస్‌పై దాడి చేయించారని ,అలాంటి వాళ్ళను శ్రీకృష్ణ జన్మభూమికి పంపించే రోజులు దగ్గరపడ్డాయని గుర్తుంచుకోవాలన్నారు.కేసీఆర్ ఉద్యోగులకు 317 జీవో తీసుకొచ్చి భార్యాపిల్లల్ని దూరం చేశారని విమర్శించారు.గత ప్రభుత్వం వేసిన నోటిఫికేషన్‌లో గ్రూప్1,గ్రూప్ 2, గ్రూప్ 4, ఎస్ఎస్‌సీ, ఇంజనీరింగ్ కోర్సులలో అన్నింటిలో స్కాములు జరిగాయని, 30 వేల ఉద్యోగాలు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఆర్డర్ కాపీ ఇచ్చి సీట్లో కూర్చోబెట్టిన ఘనత కాంగ్రెస్‌కు ఉందన్నారు.ఉద్యోగుల సీపీఎస్ విధానాన్ని తొలగించి జీపీఎస్ విధానం తీసుకొస్తామన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తుందని పేర్కొన్నారు.అదేవిధంగా రెండు లక్షల ఉద్యోగాలు వేస్తామని తెలిపారు.మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ వార్ వన్ సైడ్ అని, తీన్మార్ మల్లన్నకు సంపూర్ణ మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. సూర్యాపేటజిల్లాలోని అన్ని ఓట్లు తీన్మార్ మల్లన్నకు పడేవిధంగా చూస్తామని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ పట్టభద్రులవైపు ఉంటుందని తెలిపారు. గత ప్రభుత్వం మీద ఎన్ని అడ్డంకులు వచ్చినా కానీ, పోరాడే ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్,మాజీ శాసనసభ్యులు దోసపాటి గోపాల్,ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు మల్లు లక్ష్మి,జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు చకిలం రాజేశ్వరరావు, టీపీసీసీ సభ్యులు కొప్పుల వేణారెడ్డి,రాష్ట్ర ఎస్సీ సెల్ కార్పొరేషన్ చైర్మెన్ ప్రీతం,పట్టణ అధ్యక్షుడు అంజద్ అలీ, ధరావత్ వీరన్ననాయక్, సురేష్‌రావు, కాకికృపాకర్‌రెడ్డి,కక్కిరేణి శ్రీనివాస్, దామిడి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎంసెట్‌లో ర్యాంక్ సాధించిన విద్యార్థులకు ఘనసన్మానం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని నయనగర్‌లో ఎంసెట్‌లో ర్యాంకు సాధించిన విద్యార్థులకు బాప్టిస్ట్ చర్చి ఆధ్వర్యంలో ఘనసన్మానం కార్యక్రమం ఆదివారం నిర్వహించారు.బాప్టిస్ట్ చర్చి పాస్టర్ యేసయ్య మాట్లాడుతూ ఇటీవల వచ్చిన ఎంసెట్ రిజల్ట్‌లో కోదాడ బ్యాటరీ సంఘానికి చెందిన విద్యార్థులు మంచి ర్యాంక్ సాధించా రన్నారు.వారి కొరకు ప్రత్యేక ప్రార్థన చేశారు. ఈ కార్యక్రమంలో బొల్లికొండకోటయ్య, జగ్గునాయక్, జాన్, మోజస్, రాంబాబు, వినయ్,మంజు, రాకేశ్, జీవని, తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
సోమవారం | మే 20, 2024 | www.navatelangana.com

మాదిగ ప్రొఫెసర్లను వీసీలుగా నియమించాలి

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

రాజకీయ పదవుల్లో మాదిగలను దగా చేసిన ముఖ్యమంత్రి, విద్యారంగ పదవుల్లోనైనా తగిన ప్రాతినిధ్యం కల్పించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటికల దేవేందర్ మాదిగ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని 10 యూనివర్సిటీలకు వైస్ చాన్సలర్లను నియమించడం కోసం ప్రభుత్వం సెర్చ్ కమిటీలను ఏర్పాటు చేసిన సందర్భంగా.. తెలంగాణలో అత్యధిక జనాభా కలిగిన మాదిగ సామాజిక వర్గానికి చెందిన ప్రొఫెసర్లను రెండు యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్లుగా నియమించాలని కోరారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం జరిగిన ఉద్యమంలో ప్రజలను చైతన్యవంతం చేయడం కోసం ఆట ఆడే దగ్గర, పాట పాడే దగ్గర, జైళ్లకు వెళ్లే దగ్గర, ప్రాణ త్యాగాలు చేసే దగ్గర, ఉద్యమాన్ని సజీవంగా నడిపించడం కోసం వ్యూహకర్తలుగా, ప్రధాన ఉపన్యాసకులుగా మాదిగ కులానికి చెందిన ప్రొఫెసర్లు, విద్యార్థులు, ప్రజలే ముందు వరుసలో ఉన్నారని, అలా త్యాగం చేసిన వర్గానికి విద్యారంగ పదవుల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

డీవైఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-రామన్నపేట



మండలంలోని ఇస్కిల్ల గ్రామంలో డీవైఎఫ్ఐ గ్రామ నూతన కమిటీని ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీకి గౌరవ అధ్యక్షులుగా చిన్న బోయిన సత్యనారాయణ, అధ్యక్షులుగా చిన్నబోయిన మహేష్, ప్రధాన కార్యదర్శిగా పోషబోయిన సైదులు, ఉపాధ్యక్షులు వల్ల మహేష్, సహాయ కార్యదర్శిగా కావటి మహేష్, కోశాధికారిగా మేడబోయిన పునీలతో పాటు 25 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ మాజీ నాయకులు గన్నేబోయిన విజయభాస్కర్, మేడబోయిన శ్రీనివాస్, వల్లమల్ల నరసింహ, పోషబోయిన నరసింహ, రాపర్తి మధు పాల్గొన్నారు.

సుందరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శం



భువనగిరి..

- సీపీఐ(ఎం) రాష్ట్ర సీనియర్ నాయకులు జి.రఘుపాల్

నవతెలంగాణ-భువనగిరి

దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయం కావాలని సీపీఐ(ఎం) రాష్ట్ర సీనియర్ నాయకులు జి రఘుపాల్ అన్నారు. ఆదివారం సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సుందరయ్య జీవిత విశేషాలు అనే అంశంపై స్మారక ఉపన్యాసం చేస్తూ దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో సుందరయ్య పాత్ర గొప్పదని నాడు భూమి, భుక్తి, విముక్తి వెట్టి చాకిరి కోసం చేసిన పోరాటంలో పేద ప్రజలకు కమ్యూనిస్టు పార్టీ అండగా ఉంటూ లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్రకు నాయకత్వం వహించిన గొప్ప వ్యక్తి సుందరయ్య అని వారు అన్నారు. ఈ నేపథ్యంలో సుందరయ్య జీవితాన్ని నేటి యువత ఆదర్శప్రాయంగా తీసుకొని ప్రజా పోరాటాలను నిర్మించి ప్రజలలో జీవించాలని వారు పిలుపునిచ్చారు. వీరితోపాటు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరు మల్లేశం, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నరసింహ, మాయ కృష్ణ, గడ్డం వెంకటేష్, నాయకులు గద్దె నరసింహ, అన్నంపట్ల కృష్ణ, బోడ భాగ్య, చింతల శివ,లావుడియా రాజు, ఈర్లపల్లి ముత్యాలు, వడ్డెబోయిన వెంకటేష్, గంధమల్ల మాతయ్య, బందెల ఎల్లయ్య, అబ్దుల్లాపురం వెంకటేష్, ఓవల్దాస్ అంజయ్య, లావుడియా సరిత, గడ్డం వాణి, పాల్గొన్నారు.



రామన్నపేట..

రామన్నపేట: పుచ్చలపల్లి సుందరయ్య జీవితం అందరికీ ఆదర్శం, స్ఫూర్తిదాయకమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి, వైస్ ఎంపీపీ నాకు ఉపేందర్, పట్టణ కార్యదర్శి గాదే నరేందర్ అన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య 39 వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని పద్మశాలి కాలనీలో గంజి అశోక్, సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయంలో మేక అశోక్ రెడ్డి, మండలంలోని నిర్నెముల గ్రామంలో నాగటి ఉపేందర్ అరుణ పతాకాన్ని ఆవిష్కరించి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించడంలో సుందరయ్య అగ్రభాగాన నిలిచారని, భూస్వామ్య కుటుంబంలో పుట్టిన సుందరయ్య తన వాటాగా వచ్చిన వందలాది ఎకరాల వ్యవసాయ భూమిని పేద ప్రజలకుపంచి ఇచ్చిన ఘనత సుందరయ్యకే దక్కిందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్, మండల కమిటీ సభ్యులు కందుల హనుమంత్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గొర్రె సోములు, మండల కమిటీ సభ్యులు పిట్టల శ్రీనివాస్, సహాయ కార్యదర్శి బి సత్యం, కే వెంకటేశ్వర్లు, టీ వెంకట్ రెడ్డి, చేనేత కార్మికులు దొంత సత్యనారాయణ, రఘు రమేష్, బండ జగన్మోహన్ రెడ్డి, బోయిని మల్లేశం, నాగటి లక్ష్మణ్, నేమనంది లింగయ్య, నాగటి అంజయ్య, సుర్వి యాదయ్య, బల్లెం సత్తయ్య,ఏబూషి సాయిలు, పద్మమ్మ,లింగమ్మ, పాల్వాయి చంద్రశేఖర్ రెడ్డి, బోయిని



వలిగొండ రూరల్..

రామచంద్రం, కొత్త సిద్దయ్య, మునుగోటి అంతయ్య తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ రూరల్: భూస్వామ్య కుటుంబంలో పుట్టి పెరిగిన పుచ్చలపల్లి సుందరయ్య జీవితాంతం పేదలు వ్యవసాయ కూలీల, కార్మికుల, పేద ప్రజల కోసం పనిచేసిన గొప్ప మహనీయుడని ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శమని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు. మండల పరిధిలోని వర్కట్ పల్లి గ్రామంలో పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిర్పంగి స్వామి మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య ఉత్తమ పార్లమెంట్ సభ్యునిగా సైకిల్‌పై వెళ్లి రాజకీయాల్లో అందరికీ ఆదర్శంగా నిలిచిన గొప్ప నాయకుడన్నారు. పిల్లలు పుడితే తనలో స్వార్థం పెరుగుతుందనే భావనతో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకుని తన జీవితం మొత్తం పేదల కోసం పనిచేసిన త్యాగమూర్తి అన్నారు. స్వాతంత్ర ఉద్యమ సమయంలో బాల్య దశలోనే పోరాటాలకు ఉత్తేజితులై కమ్యూనిస్టు పార్టీకి ఆకర్షితులై దక్షిణ భారతదేశంలో సీపీఐ(ఎం) నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన మహనీయుడని, సీపీఐ(ఎం) మొదటి జాతీయ కార్యదర్శిగా పనిచేశారని, ఎంపీ ఎమ్మెల్యేగా పార్లమెంటు, అసెంబ్లీలో చట్టసభలకు వన్నెతెచ్చిన రాజకీయ సిద్ధాంతకర్త అన్నారు. ఆయన స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమైందని ఆయన చూపిన దోపిడీ, పీడనలేని సమ సమాజం కోసం, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాటం నిర్వహించడమే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళని, ఆయన ఆశయ సాధనకు పునరంకితం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) వర్కట్ పల్లి శాఖ కార్యదర్శి మెట్టు రవీందర్ రెడ్డి, నాయకులు గూడూరు బుచ్చిరెడ్డి, ఆకుల మారయ్య రొండి రాములు,గోగు కిష్టయ్య,రొండి మల్లేశం, నాగవెల్లి లక్ష్మయ్య,మెట్టు లక్షమ్మ,సిర్పంగి స్వప్న,బాబు తదితరులు పాల్గొన్నారు.

భూదాన్ పోచంపల్లి: సీపీఐ(ఎం) ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం మండల కేంద్రంలో కోదండ రామ్ రెడ్డి పెద్దన్న పవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి



భూదాన్‌పోచంపల్లి..

పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి మాట్లాడుతూ నేటి యువత సుందరయ్య స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని అన్నారు పుచ్చలపల్లి సుందరయ్య జీవితమంతా ప్రజాసేవకే అంకితం చేసిన ధన్యజీవి సుందరయ్య అని రక్షణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత తెలంగాణలో జరిగిన సాహిత రైతాంగ పోరాటానికి నేతృత్వం వహించి వ్యక్తి అని నిరంబరతకు త్యాగానికి ఆయన పేరు అని 15 ఏళ్ల వయసులోనే ఉప్పు సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొని నాయకత్వం వహించారని ప్రజాక్షేమమే పరమ వదిగా ఉద్యమ ఊపిరిగా ప్రజాసేవకే అంకితమై ఆడంబరాలకు ఆర్భాటాలకు దూరంగా ఉంటూ జీవితాన్ని గడిపిన మహోన్నత వ్యక్తి సుందరయ్య గారిని అన్నారు వీరితో పాటు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శివర్గ సభ్యులు కోట రామచంద్రారెడ్డి ప్రసాదం విష్ణు మంచాల మధు పట్టణ నాయకులు గూడూరు కృష్ణారెడ్డి బుగ్గ లక్ష్మయ్య దుబ్బాక జగన్ వడ్డేపల్లి యాదగిరి ఆలీ పొన్నమోని కృష్ణ ఉప్పునూతల యాదగిరి పాల్గొన్నారు.

బీబీనగర్: పేద ప్రజల కోసం తన జీవితాన్ని త్యాగం చేసి సమాజానికి అంకితం చేసిన గొప్ప నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య అని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంతో పాటు కొండమడుగు, మగ్గంపల్లి, గ్రామాల్లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల విముక్తి కోసం ఉన్నత వర్గంలో పుట్టి పేద ప్రజల బతుకులు బాగుకోసం భూమి, భుక్తి, విముక్తి కోసం పోరాటం చేసిన వ్యక్తి సుందరయాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కందాడి దేవేందర్ రెడ్డి, టంటం వెంకటేష్ బండారు శ్రీరాములు, బండారు శ్రావణ్, పొట్ట యాదమ్మ మండకిరణ్, ఎల్లమ్మ, సత్యనారాయణ, ఎరుకల బిక్షపతి, ఉమర్ ,శివగల పాండు, చీర నాగేష్, కాసిం, బసవ రెడ్డి, రమేష్, శ్రీనివాస్,



బీబీనగర్..

నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

గుండాల: పుచ్చలపల్లి సుందరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శమని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మద్దెపురం రాజు అన్నారు. ఆదివారం గుండాలలో పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సంధర్భంగా సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన జీవితమంతా ప్రజా సేవకే అంకితం చేసిన ధన్యజీవి పుచ్చలపల్లి సుందరయ్య అన్నారు. సుందరయ్య స్వాతంత్రోద్యమంలో పాల్గొని అనంతరం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించినటువంటి మహోన్నతమైన వ్యక్తి అని వారి జీవితం నుండి పోరాటం,సేవ,త్యాగనిరతి నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.దక్షిణ భారత దేశంలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో ప్రథమ భాగంలో నిలిచారని, భారత స్వాతంత్ర ఉద్యమంలో తన 17వ ఏట గాంధీజీ చేపట్టిన ఉప్పు సత్యాగ్రహం,సహాయ నిరాకరణ, సైమన్ కమిషన్ గో బ్యాక్ లాంటి ఉద్యమాల్లో పాల్గొన్నారు. సమాజంలో మార్పు రావాలంటే అది మొదట మన నుండి రావాలని తనకు తండ్రి ద్వారా సంక్రమించిన యావదాస్తిని ప్రజలకు పంచి పెట్టారని కొనియాడారు.వ్యవసాయ కూలీల కూలీ పెంపు కోసం జరిగిన పోరాటం తన ఇంటి నుంచి ప్రారంభించిన త్యాగశీలి అన్నారు.



గుండాల..

నిరంతరం కులం,మతం,ప్రాంతీయ తత్వాన్ని వీడి బలమైన కార్మిక ఉద్యమాన్ని నిర్మించడమే సుందరయ్యకు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు ఎండీ ఖలీల్, మహబూబ్, బాలయ్య జ్యోతి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్: పోరాటం సేవాతత్వం త్యాగాలతో కూడిన సుందరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శమని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్, పీఏసీఎస్ మాజీ చైర్మెన్ మోరీగాడి చంద్రశేఖర్ అన్నారు. ఆలేర్ పట్టణంలో ఆదివారం సీపీఐ(ఎం) నాయకులు స్వర్గీయ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి, సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆ పార్టీ కార్యాలయంలో సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎంఏ ఇక్బాల్, మోరిగాడి చంద్రశేఖర్‌లు మాట్లాడుతూ తన జీవితమంతా ప్రజాసేవకే అంకితం చేసిన ధన్యజీవి పుచ్చలపల్లి సుందరయ్య అని అన్నారు సుందరయ్య తన జీవితంలో స్వాతంత్రోద్యమంలో పాల్గొన్నారన్నారు. సమాజంలో మార్పు రావాలంటే మొదట మన నుండి రావాలని, తనకు తండ్రి ద్వారా సంక్రమించిన యావదాస్తిని ప్రజలకు పంచి పెట్టారని , వ్యవసాయ కూలీల కూలీ పెంపు కోసం జరిగిన పోరాటం తన ఇంటి నుంచి ప్రారంభించిన త్యాగశీలి అని అన్నారు. నిరంతరం కులం మతం ప్రాంతీయ తత్వాన్ని విడి బలమైన కార్మిక ఉద్యమాన్ని నిర్మించడమే సుందరయ్యకు నిజమైన నివాళి అని ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ నాయకులు మోరీగాడి రమేష్, ఘనగాని మల్లేష్, వడ్డేమాన్ బాలరాజు, కాసుల నరేష్, మోరిగాడి అశోక్, బొప్పిడి యాదగిరి, చింతల నాగరాజు, ఎండి మతిన్, ఎర్ర రాజు, చెక్క పరశురాములు, ఘనగాని రాజు, ఎండి అఖిల్, బర్ల సిద్దులు, చౌడబోయిన అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



ఆలేరుటౌన్..

చౌటుప్పల్: చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఆదివారం సీపీఐ(ఎం) మున్సిపల్‌కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎమ్.డి.పాషా, గంగదేవి సైదులు, బండారు నర్సింహా మాట్లాడారు. పేద వర్గాలు, కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోసం సుందరయ్య సమరశీల పోరాటాలు నిర్వహించారన్నారు. సుందరయ్య తనకున్న భూమిని పేదలకు పంచిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. సుందరయ్య ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మున్సిపల్ కార్యదర్శివర్గ సభ్యులు దండ అరుణ్‌కుమార్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్, నాయకులు గోశిక కరుణాకర్, ఉష్కాగుల శ్రీనివాస్, బత్తుల దాసు, ఉష్కాగుల



చౌటుప్పల్..

రమేశ్, బత్తుల లక్ష్మయ్య ఎర్ర ఊషయ్య, బొమ్మకంటి కృష్ణ, సప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, కలకుంట్ల శివకుమార్, నెల్లికంటి నర్సింహా, ఆదిమూలం నందీశ్వర్, బోయ యాదయ్య, యుగంధర్‌రెడ్డి, బొజ్జ బాలయ్య, గుణమోని రాములు, ఎస్‌కె.మదార్, శ్రీనివాస్, వెంకటేశం పాల్గొన్నారు.




ఆర్‌కే హాస్పిటల్ పల్లెపల్లెకు వైద్యం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి పట్టణంలోని శ్రీ ఆర్కే హాస్పిటల్, చావా ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న పల్లె పల్లెకి వైద్యం కార్యక్రమంలో భాగంగా 108వ ఉచిత వైద్య శిబిరం సిద్దిపేట జిల్లా జగదేవ్పూర్ మండలం పీర్లపల్లి గ్రామం నందు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో డాక్టర్ రాజ్ కుమార్గ్ మాట్లాడుతూ ప్రజలకు దీర్ఘకాలిక వ్యాధులను గురించిన అవగాహన మరియు వాటికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అదేవిధంగా మన శ్రీ ఆర్కే హాస్పిటల్ భువనగిరి పట్నం నందు స్థాపించి పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పదవ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా ఈ సమ్మర్ హాలిడేస్ నందు అతి తక్కువ ఖర్చుతో స్త్రీల కొరకు సర్జరీ సౌకర్యాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరం నందు గ్రామ ప్రజలకు వివిధ పరీక్షలు నిర్వహించి వారికి అవసరమగుమందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ అధినేత డాక్టర్ చావా రాజ్ కుమార్, డాక్టర్ చావా ఆశ్లేష ఆస్పత్రి సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

అనాథలకు మనోధైర్యాన్ని కల్గిద్దాం

- వీహెచ్‌పీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు ధరణికోట నర్సింహ



నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

పుట్టిన రోజు, పెళ్ళిరోజు వేడుకలను అనాధ శ్రమంలో జరుపుకొని వారికి మనోధైర్యాన్ని కల్గిద్దామని వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు ధరణి కోట నర్సింహ అన్నారు. ఆదివారం, యాదగిరిగుట్ట మండలం వంగపల్లి అమ్మ ఒడి అనాదాశ్రమంలో సంస్థ సభ్యులు మచ్చ ఉపేందర్ గౌడ్ కుమార్తె మచ్చ వర్షిణి పుట్టినరోజు వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అనాధలకు, వృద్దులకు ఆధరణ కరువైందని ఆయన అన్నారు. నేటి సమాజంలో మానవత్వం, నైతిక విలువలు, పెద్దల పట్ల గౌరవం లాంటివి పిల్లలకు బాల్యం నుంచే నేర్పించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం అమ్మ ఒడి అనాదాశ్రమంలో కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పుట్టినరోజు వేడుకలు జరుపుకున్న మచ్చ వర్షిణి ని పలువురు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల పరిరక్షణ సమితి జిల్లా డైరెక్టర్ మచ్చ ఉపేందర్, నాయకులు జాగిల్లపురం అయిలయ్య, ఇంజ పద్మ బబ్బూరి రాజు, మచ్చ బాలరాజు, ఆశ్రమం నిర్వాహకురాలు చింతకింది దివ్య, ఆశ్రమం లోని యువకులు, వృద్దులు పాల్గొన్నారు.

కేసీఆర్ ప్రభుత్వం 2 లక్షల ఉద్యోగాలిచ్చింది

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కేటీఆర్

నవతెలంగాణ-ఆలేరుటౌన్



బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు రెండు లక్షల ఉద్యోగాలు ఇచ్చిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తానే ఉద్యోగాలు ఇచ్చానంటూ ప్రచారం చేసుకుంటున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో ఆదివారం ఇమిడి నరసింహారెడ్డి గార్డెన్‌లో ఉమ్మడి నల్లగొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల పట్టా బద్రుల ఎన్నికల సందర్భాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ మూడు ఉమ్మడి జిల్లాలు, 34 నియోజకవర్గాల పరిధిలో నాలుగు లక్షల 73 వేల మంది విద్యావంతులు ఉన్నారన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికి నాలుగు సార్లు బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపొందారని, ఏనుగుల రాకేష్ రెడ్డి ధనవంతుడు కాదని, శ్రీమంతుడు అంతకంటే కాదని, ఒక సాధారణ రైతు కుటుంబంలో వర్ధన్నపేట నియోజకవర్గం వంగాపహాడ్ని గ్రామంలో జన్మించారని, అతని తండ్రి ఒక రైతని చెప్పారు. మంచి వ్యక్తిత్వం ఉన్న ఆయనని పట్టాభద్రులు గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. యూట్యూబ్ ఛానల్ ద్వారా బ్లాక్ మెయిల్ చేసే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని చిత్తుగా ఓడించాలన్నారు. ఉమ్మడి నల్లగొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల పట్టబద్రుల అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా ఆరు గ్యారెంటీ పథకాలు ఏవి అమలు కాలేదని విమర్శించారు. తనకు పటాబాదులో ఎమ్మెల్సీ అవకాశం ఇవ్వాలని, నిరుద్యోగుల యువత పక్షాన ప్రభుత్వాన్ని నిలదీస్తానని తెలిపారు. ప్రశ్నించే గొంతుకనని, ప్రజల కష్ట సుఖాలను ఆలోచిస్తానని తెలిపారు. అది మంత్రి ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వాన్ని నిలదీస్తూ ధైర్యంగా కొట్లాడేవాడు ఇందులో రాకేష్ రెడ్డి అని, మంత్రి రేవంత్ రెడ్డిని ప్రశ్నించే ధైర్యం ఉన్నవాడని ఓటు వేసి గెలిపించాలన్నారు. బూతుల మాట్లాడే సీఎంకు బూతులు మాట్లాడే అభ్యర్థులే కావాలని, రాకేష్ రెడ్డి ది ప్రజా బ్రతుకు పోరాటమని తెలియజేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బూడిద బిక్షమయ్య, గొంగిడి సునీత, జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి సభను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సమావేశంలో మదర్ డైరీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేశం, చింతల వెంకటేశ్వర రెడ్డి, టిఆర్ఎస్ పట్టణ, మండల అధ్యక్షులు పుట్ట మల్లేశం, గంగుల శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పిఏసిఎస్ చైర్మన్ మొగలగాని మల్లేశం, వైస్ చైర్మన్ చింతకింది చంద్రకళ మురహరి, నాయకులు చింతకింది మురళి, బొట్ల పరమేశ్వర్, మొరిగాడి వెంకటేష్, పత్తి వెంకటేష్,ఎసిరెడ్డి మహేందర్ రెడ్డి, రసిరిగిరి విద్యాసాగర్, మామిడాల భాను, ఐలి నరేష్, రంజిత్ రెడ్డి, మహేష్, కిష్టయ్య, రమేష్ మాజీ ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గంలోని పట్టా బద్రులు, టిఆర్ఎస్ కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

లారీలో చెలరేగిన మంటలు

నవతెలంగాణ-భువనగిరి అర్బన్



భువనగిరి పట్టణ శివారులో గల నయారా పెట్రోల్ బంకులో ఓ లారీలో మంటలు చెలరేగిన సిబ్బంది అప్రమత్తతో పెను ప్రమాదం తప్పిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. వివరాల్లోకెళితే.. డీజిల్ కోసం వచ్చిన ఓ లారీ డీజిల్ ట్యాంకర్ ఒక్కసారిగా పగిలిపోవడంతో ట్యాంక్‌లో ఉన్న డీజిల్‌తో పెద్ద మంటలు చెలరేగాయి. పెట్రోల్ బంకు సిబ్బంది ఫైర్ సిలిండర్ల సహాయంతో మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చారు. దీంతో పెను ప్రమాదం తప్పడంతో స్థానికులు ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు.

టీజీగా మార్చాలని ప్రభుత్వ ఉత్తర్వులు జారీ

- కలెక్టర్ హనుమంతు కె జెండగే

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

తెలంగాణ సంక్షిప్త పదాన్ని 'టీఎస్'కి బదులుగా టీజీగా మార్చాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే జెండగే ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వులు, నోటిఫికేషన్లు, నివేదికలు, లెటర్ హెడ్‌లలో టీజీగా ఉండాలని, ప్రభుత్వ శాఖలు, సంస్థలు, అటానమస్ విభాగాలన్నీ దీనిని పాటించాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని అధికారిక వ్యవహారాలకు వర్తింపజేసేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, ఇది తక్షణమే అమల్లోకి వచ్చిందని, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలన్నింటికీ ఇది వర్తిస్తుందన్నారు. వెబ్‌సైట్లతో పాటు అన్ని రకాల ఎలక్ట్రానిక్ డాక్యుమెంట్లు, ఆన్లైన్ ప్లాట్ ఫామ్ లలో, రిపోర్టుల్లో ఇకపైన 'టీజీ' పదాన్నే (అబ్రివేషన్) వినియోగించాలని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం 'టీజీ' అనే అబ్రివేషన్‌ను అధికారికంగా గుర్తించడంతో ఈ మార్పును అన్ని విభాగాలూ అమల్లోకి తెచ్చేలా ఆయా డిపార్టమెంట్ల కార్యదర్శులు, హెచ్‌ఓడీలు పర్యవేక్షించాలని ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొన్నారని, ఈ సందర్భంగా అన్ని కార్యాలయాల్లో టీఎస్ కు బదులుగా టీజీగామార్చి ఈ నెల 26వ తేదీ లోగా నివేదికలు సమర్పించాలని శాఖల అధికారులను ఆదేశించారు.



భక్తజన సంద్రంగా మారిన గుట్ట

- రద్దీతో బ్రేక్ దర్శనం రద్దు.. నిత్య ఆదాయం రూ.85 లక్షలు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

వేసవి సెలవులతో పాటు ఆదివారర కావడంతో యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మి నర్సింహ్మా స్వామి దేవాలయం భక్త జన సంద్రంగా మారింది. ఉదయం నుండే భక్తులు క్యూ లైన్లలో కిక్కిరిసి పోయారు. దర్మదర్శనంకు సుమారు 4 గంటల సమయం పట్టగా శీఘ్ర దర్శనంకు గంట నుండి రెండు గంటల సమయం పట్టింది. ప్రసాదాల విక్రయం దగ్గర రద్దీ కనిపించింది. బారి సంఖ్యలో వహనాలు తరలి రావడంతో రద్దీ ఏర్పడింది. కోండ పైన వాహనాలతో గందరగోళం ఏర్పడింది. రద్దీ కారణంగా సాయంత్రం బ్రేక్ దర్శనంను అదికారులు రద్దు చేశారు. ఆదివారం ఒక్క రోజే భక్తుల నుండి స్వామి వారికి రూ.85,33,262 ఆదాయం సమకూరింది. ప్రధాన బుకింగ్ ద్వారా రూ.12,32,800, కైంకర్యములు రూ.3,100, సుప్రభాతం రూ.22,600 బ్రేక్ దర్శనం రూ.6,41,400 వ్రతాలు రూ.2,68,800 వాహన పూజలు రూ.22,800 వీఐపీ దర్శనం రూ.16,95,000, ప్రచారశాఖ రూ.37,469 పాతగుట్ట రూ.1,13,700, కొండపైకి వాహన ప్రవేశం రూ.10,00,000 యాదఋషి నిలయం రూ.3,70,820, సువర్ణ పుష్పార్చన రూ.1,40,296, శివాలయం రూ.17,600, పుష్కరిణీ రూ.1600 ప్రసాదవిక్రయం రూ.26,88,850, కళ్యాణ కట్ట రూ.2,01,000 ఆలయ పునరుద్ధణ నిధి రూ.5000 శాశ్వత పూజలు రూ.2500 లాకర్స్ రూ.540 ఇతరములు రూ.42,192 అన్నదానం రూ.25,195 ఆదాయం వచ్చింది.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట యాదాద్రిభువనగిరి
సోమవారం | మే 20 . 2024 | www.navatelangana.com

మేడి ఈదయ్యను పరామర్శించిన రవీందర్

నవతెలంగాణ-నకిరేకల్

కట్టంగూరు మండలకేంద్రానికి చెందిన సీనియర్ నాయకులు, అంబేద్కర్‌వాది, దళిత నాయకుడు మేడి ఈదయ్యకు ఇటీవల రోడ్డు ప్రమాదం జరగడంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు.ఆదివారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ఈదయ్య ను పరామర్శించి ఆరోగ్య యోగ క్షేమాలు అడిగి తెలుసు కున్నారు.ఆయన వెంట కట్టంగూర్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చెరుకు యాదగిరి, నాయకులు నర్సింగ్ దుర్గయ్య గౌడ్, అంతటి గోపాల్, గద్దపాటి దానయ్య, శ్రీనివాస్, విజయ్, సతీష్, యూసుఫ్, నక్షత్ ఉన్నారు.



శ్రీసాయి యాదాద్రి సేవ వృద్ధాశ్రమంలో అన్నదానం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

మండలంలోని పెద్ద కొండూరు గ్రామంలోని శ్రీసాయి యాదాద్రి సేవ వృద్ధాశ్రమంలో పల్సం బిక్షపతి- అండాలు దంపతుల జ్ఞాపకార్థంగా వారి కుమారుడు పల్సం రవి-అన్నపూర్ణ దంపతులు ఆదివారం వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనాధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేయడం తమ పూర్వజన్మ సుకృతం అన్నారు. ముఖ్యంగా ఇంత మంది వృద్ధులకు ఆశ్రయం కల్పించి వారికి నిత్య అన్నదానం చేస్తూ వారి బాగోగులు చూస్తున్న శ్రీసాయి యాదాద్రి సేవ వృద్ధాశ్రమం నిర్వాహకులు అశోక్,శెట్టిని ఈ సందర్భంగా అభినందించారు.



మిలర్ల రేషన్ బియ్యం దందా

- గోదాముల నుంచే నకిలీ కాగితాలతో అక్రమ దందా
- అమ్మ రైస్‌మిల్లులో పట్టుబడిన 794 బస్తాల పీడీఎస్ బియ్యం
- పట్టుకున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు, పోలీసులు
- పలు రైస్‌మిల్లుల్లోనూ రీసైక్లింగ్ వ్యాపారం

నవతెలంగాణ-పెద్దవూర

రేషన్ బియ్యం గుట్టు చప్పుడు కాకుండా పక్కదారి పడుతోంది. మిల్లులలోనే రీసైక్లింగ్ చేస్తున్న అక్రమార్కులకు ఈ దందా కాసుల వర్షం కురిపిస్తోంది. నల్గొండ జిల్లా పెద్దవూర, హాలియాలో భారీగా రేషన్ బియ్యం పట్టుబడ్డాయి. మండలం పరిధిలోని తెప్పల మడుగు స్టేజీ వద్ద అమ్మా రైసు మిల్లులపై దాడులతోపాటు, అక్రమంగా పీడీఎస్ రైస్‌ను తరలిస్తున్న లారీని విజిలెన్స్ అధికారులు శనివారం రాత్రి పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 16 తేదీన మధ్యాహ్నం నల్గొండ పోలీస్ టాస్క్‌ఫోర్స్ విభాగం వారికీ మరియు పెద్దవూర ఎస్ఐకి వచ్చిన సమాచారం మేరకు పెద్దవూర మండలంలోని తెప్పలమడుగు గ్రామ శివారులో గల అమ్మ రైస్ మిల్‌లో పీడీఎస్ బియ్యం అక్రమ నిల్వ కలిగి వున్నాయని తెలియగా వెంటనే పోలీస్ వారు రైస్ మిల్ వద్దకు వెళ్ళి అందులో తనిఖీ నిర్వహించగా అందులో 749బస్తాల రేషన్ బియ్యం పట్టుబడింది. అట్టి విషయంలో పెద్దవూర పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ నిర్వహించగా ఈ విస్తుపోయే నిజాలు బయట పడ్డాయి. సివిల్ సప్లై విభాగంలో సరుకుల పంపిణీకు సంబంధించి కాంట్రాక్టర్‌గా పని చేస్తున్న కందుల వెంకటరమణ అను అతను మరియు పెద్దవూర మండలం తెప్పలమడుగు గ్రామ శివారులోని అమ్మ రైస్ మిల్ యొక్క ఓనర్ మలిగిరెడ్డి రామానుజ రెడ్డి, సివిల్ సప్లై విభాగంలో స్టేటు కాంట్రాక్టర్లుగా పనిచేస్తున్న బూరుగు శ్రీనివాస్, కుక్కడం రమేష్ కలిసి నల్గొండలోని బియ్యం గోదాంలో ఔట్సోర్సింగ్ ఎంప్లాయ్‌గా పనిచేస్తున్న లింగాల మల్లేష్, శ్రీకాంత్ అను వారితో కలిసి ఒక పథకం ప్రకారం జిల్లా గోదాం నుండి బియ్యంను నఖిలీ సర్టిఫికెట్లును సృష్టించి రేషన్ బియ్యంను లారీల్లో లోడ్‌చేసి వాటిని గోదాంకు తరలించకుండా బూరుగు శ్రీనివాసులు వద్ద పనిచేస్తున్న ఎడ్ల ఆంజనేయులు అను అతని లారీలో ఈనెల 15వ తేదీన ఒక లారీ, 16న రెండు లారీలలో నల్గొండలోని ప్రభుత్వ గోదాం నుంచి నేరుగా పెద్దవూర మండలం లోని అమ్మ రైస్ మిల్‌కి తరలించి వాటిని వేరే బ్యాగులలో ప్యాక్ చేసి తిరిగి అవే బియ్యాన్ని ప్రభుత్వంకి అమ్మేందుకు ప్రయత్నం చేస్తున్నారు. అందుకు మిల్లులో అకౌంటెంట్‌గా పని చేస్తున్న వెంపటి సంతోష్ కుమార్, క్యాషియర్‌గా పని చేస్తున్న లింగంపల్లి సైదులు ఇద్దరు సహకరించారని తెలిపారు. ఈ నెల 16 వతేదీన బియ్యం నింపుకొని ఎడ్ల ఆంజనేయులు అమ్మ రైస్ మిల్లు వద్దకు రాగా నల్లగొండ టాస్క్ ఫోర్స్ అధికారులు, పెద్దవూర పోలీసులు అట్టి విషయాన్ని తెలుసుకుని పిడిఎస్ బియ్యంను అన్లోడ్ చేస్తుండగా పట్టుకున్నారు. రెండవ లారీని హలియా పోలీస్‌లు పట్టుబడి చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ద్వారా ప్రజలకు వెళ్లవలసిన రేషన్ బియ్యంను ఒక పథకం ప్రకారం పక్కదోవ పట్టించి అమ్మ రైస్ మిల్లులో పెట్టి మిల్లుకు సంబంధించిన బ్యాగులో తిరిగి వాటిని నింపి వాటిని అమ్ముతూ లాభాలు సాధిస్తూ మోసం చేస్తున్నారు. బియ్యం తరలిస్తున్న లారీని, కాగితాలను, అలానే 749 బస్తాల బియ్యం తోపాటు, విడి బియ్యంను స్వాధీనం చేసుకుని పౌర సరఫరా అధికారులకు అప్పగించామని ఎస్ఐ వీరబాబు తెలిపారు. ఈ విషయమై లింగాల మల్లేష్, వెంపటి సంతోష్ కుమార్, సైదులు, ఎడ్ల ఆంజనేయులు అను వారిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని, మిగతావారు పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఈ కేసులోఇంకా ఎవరైనా ఉన్నారా అనే విషయంలో విచారణ చేపడుతున్నట్లు తెలిపారు.



బీసీ కులగణన వెంటనే చేపట్టాలి

- తెలంగాణ హోమియో డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చినకని శివప్రసాద్

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులగనన ప్రక్రియ చేపట్టిన తర్వాతే, రిజర్వేషన్లను 50 శాతానికి పెంచి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని సహస్ర ఫౌండేషన్ చైర్మెన్ తెలంగాణ రాష్ట్ర హోమియోపతి డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు చినకాని శివప్రసాద్ ఒక ప్రకటనలో ఆదివారం తెలిపారు. శాసనసభ ఎన్నికల ప్రచారంలో కులగనన చేపడతామని హామీ ఇచ్చినటువంటి తెలంగాణ కాంగ్రెస్ ప్రదేశ్ కమిటీ అధ్యక్షులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లోక్‌సభ ఎన్నికలు ముగియగానే జూన్ చివరి వారంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి న్యాయం కాదని శివప్రసాద్ పేర్కొన్నారు. బీసీ కులగన చేపట్టిన తర్వాత మాత్రమే స్థానిక సంస్థల ఎలక్షన్లు నిర్వహించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినకని శివప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



ఘనంగా ఏకాదశి నగర సంకీర్తన

నవతెలంగాణ-రాజాపేట

మండలంలోని రఘునాథపురం గ్రామంలో మర్యుకు శ్రీశ్రీశ్రీ యతివర భావానంద భారతి స్వామి అనుగ్రహంతో శ్రీ విశ్వనాథ గురువు ఆశీస్సులతో అదరాసుపల్లి శ్రీధర్ శర్మ పర్యవేక్షణలో పాండురంగ ఆశ్రమం కేంద్రంగా శతకోటి హరే రామ నామ జప యజ్ఞం పునస్కరించుకుని ఏకాదశి నగర సంకీర్తనలు ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిలక లక్ష్మీనారాయణ దంపతులు ,వల్లకాటి బాబురావు, సామల భాస్కర్, కటకం సంతోష్, బింగి శివరాజ్ ,బొద్దుల వెంకటేశం ,శ్రీమతి మాదూరి సునంద, వెంగల్ దాస్ శ్రీలత, అవధూత శ్రీను, చెన్న బాల సిద్దులు, బెజగం ఆత్మలింగం, దుడుక బాలాజీ, సామల రమేష్ బల్ల నాగభూషణం, మహేశ్వరం చంద్రమౌళి, మద్ది లక్ష్మీనారాయణ, రేగొండ వెంకటేశం చెట్లపల్లి శ్రీధర్ ,ఉప్పల రమేష్, కొండ సురేష్, బొడ్డు పాండరి, బిజ్జాల ఈశ్వర్, సామల గౌతమ్ కృష్ణ, బిజ్జాల నరసింహులు, బల్లవివేక్, లోక శ్రీనివాస్ ,చిప్ప సుదర్శన్, కటకం శ్రీనివాస్, బొమ్మ వెంకటేశం, ఆడపు శివ, బూరెల శ్రీనివాస్, లోక వెంకటేష్, వెంగల్ దాస్ నర్సింలు, భరత్, భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



వాల్ పెయింటర్ కళాకారులను ఆదుకోవాలి

- రాష్ట్ర అధ్యక్షుడు గాజుల శ్రీరామ్, రాష్ట్ర గౌరవ సలహాదారుడు మీసాల నాగేశ్వర్‌రావు

నవతెలంగాణ-సూర్యాపేట

నిరాదరణకు గురవుతున్న వాల్‌పెయింటింగ్ కళాకారులను ప్రభుత్వాలు ఆదుకోవాలని తెలంగాణ వాల్‌పెయింటింగ్ ఆర్టిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల శ్రీరామ్, రాష్ట్ర గౌరవ సలహాదారుడు మీసాల నాగేశ్వర్‌రావు కోరారు.ఆదివారం జిల్లా స్థానిక శ్రీలక్ష్మీగార్డెన్‌లో ఉమ్మడి నల్లగొండ ఖమ్మం జిల్లాల సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ఆత్మీయ సమ్మేళనంలో వారు పాల్గొని మాట్లాడారు. వాల్‌పెయింటింగ్ కళాకారులకు గతంలో రాజకీయంగా, వాణిజ్యపరంగా ఎంతో గుర్తింపు ఉండేదన్నారు. ప్రస్తుతం ఆదరణలేక ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు.వాల్‌పెయింటర్ కళాకారులను చేతి పని కళాకారులుగా గుర్తిస్తూ ప్రభుత్వాలు పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఆదుకోవాలని కోరారు.త్వరలో సంఘాన్ని ట్రేడ్ యూనియన్‌గా మార్చబోతున్నామని దీని వల్ల వాల్‌పెయింటింగ్ కళాకారులకు ఈఎస్ఐ,ఈపీఎఫ్ సౌకర్యం అందే అవకాశం ఉందన్నారు.ప్లాస్టిక్ నిర్మూలనలో మావంతు కృషి చేస్తున్న మాకు ప్రభుత్వాలు 50 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఫించన్ అందజేయాలని కోరారు.వడ్డీలేని రుణాలు అందజేసి ఆదుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సీతారాములు, రవి, గురుప్రసాద్, మౌలానా, వెంకన్న ఉపేంద్ర, భాస్కర్, బాలు, స్వామి, మన్నెరాము, వెంకటేశ్వర్లు, కొత్తూరి మోహన్, సత్యేందర్, ఖాసీం, ప్రభాకర్ మధు, గోపాల్, శేఖర్,నర్సింహా, వీరభద్రం,బాలకృష్ణ, రమేష్ వెంకటేష్, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్‌రెడ్డిని గెలిపించాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

ప్రశ్నించే గొంతుక,ఉద్యమకారుడు,విద్యావంతుడు,పోరాటాలలో ఆరితేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సూర్యాపేట శాసనసభ్యులు మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పిలుపునిచ్చారు.ఆదివారం తిరుమలగిరి మున్సిపల్ పరిధిలోని శుభమస్తు ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై అయన ప్రసంగించారు.మూడు పర్యాయాలు నల్గొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులే అత్యధిక మెజార్టీతో విజయం సాధించారని తెలిపారు.ఈ ప్రాంత ప్రజలకు తెలంగాణ సాయుధ పోరాటంతో పాటు తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న చరిత్ర ఉందన్నారు.బీఆర్ఎస్ పార్టీ అంటేనే ఈ ప్రాంత ప్రజలకు ఎంతో అభిమానమన్నారు.ఈ నెల 27న జరగనున్న వరంగల్, ఖమ్మం, నల్గొండ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ సమావేశంలో తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్, సూర్యాపేట జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్‌రావు, నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాలబీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి, బీఆర్ఎస్‌సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, రైతుబంధు జిల్లా అధ్యక్షులు రజాక్‌తో పాటు వివిధ మండలాల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయసమ్మేళనం

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని మునిపంపుల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003-04 విద్యా సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకొని మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. నాడు విద్యను బోధించిన నాటి గురువులను ఆత్మీయంగా సత్కరించారు. బాల్యమిత్రులు కలుసుకున్నారంటే ఆనందానికి అవధులు ఉండవని చెప్పవచ్చు వారంతా చిన్ననాటి స్నేహితులు ఒకేచోట కలసి చదువుకున్నారు. 20 సంవత్సరాల తర్వాత ఒకే చోట కలుసుకొని కుశల ప్రశ్నలు వేసుకుంటూ ఆత్మీయ పలకరింపులు, ఆలింగానాలు చేసుకుంటూ యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్సింహా, వెంకటయ్య, బ్రహ్మాచారి, రషీద్, వెంకటరెడ్డి, రఘువీర్ సింగ్, కవిత, ప్రస్తుత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిరుమల్ రెడ్డి, విద్యార్థులు గాదే కృష్ణ, మేకల నర్సింహా, గోషిక రాము, బేతు ధర్మేందర్, యాదాసు లక్ష్మణ్ కుమార్, మేడి భాషయ్య, వేముల మహేష్, గోగు రామచంద్రం, కట్ట అరుణ్ కుమార్, కర్రె స్వామి, పొలాస ఉపేందర్, రమేష్ బాబు, మహేష్ (ఆర్మీ) తదితరులు పాల్గొన్నారు.



సుందరయ్య ఆశయ సాధన కోసం కృషి చేయాలి

- సీపీఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోటగోపి

నవతెలంగాణ-సూర్యాపేట

తమ జీవితాంతం ఎర్రజెండా నాయకత్వంలో తాడిత పీడిత ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహించిన పీడిత ప్రజల ప్రియతమ నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని సీపీఐఎం జిల్లా కార్యదర్శి పిలుపునిచ్చారు. సుందరయ్య 39వ వర్థంతి సందర్భంగా ఆదివారం స్థానిక సుందరయ్య నగర్‌లో చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధనిక కుటుంబంలో పుట్టిన సుందరయ్య పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు నిర్వహించారన్నారు. వ్యవసాయ కార్మిక సంఘాన్ని స్థాపించి కూలి దోపిడి పసిగట్టి పేదలకు న్యాయం కోసం కృషి చేశాడని కొనియాడారు. శాసనసభ్యుడిగా, రాజ్యసభ సభ్యుడిగా పనిచేసి చట్టసభలలో పేద ప్రజల వాణిని వినిపించిన మహానేత సుందరయ్య అని పేర్కొన్నారు. నేటి రాజకీయ చరిత్రలో సుందరయ్య లాంటి నాయకులు కనిపించడం అరుదన్నారు. కమ్యునిస్టు గా కడ వరకు పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాడిన తన జీవితాన్ని అంకితం చేసిన సుందరయ్యను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం టూ టౌన్ కార్యదర్శి బత్తుల వెంకన్న,సుందరయ్య నగర్ శాఖ కార్యదర్శి ముకర్ల వెంకన్న, శాఖా నాయకులు నగిరె వెంకన్న, కృష్ణయ్య లింగయ్య ,అనసూర్య, లింగమ్మ ,ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నూతనకల్

ఇటీవల(శనివారం) మండల పరిధిలో అలుగునురు గ్రామనికి చెందిన మల్లెబోయిన కాటమయ్య ఒక్క గేదె,దిండిగాళ్ళ లింగరాజు మూడు గేదెలు కరెంట్ షాక్ తో మరణించగా విషయం తెలుసుకున్న తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ఆదివారం ఆ బాధ్యత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం జిల్లా విద్యుత్ శాఖ అధికారితో చరవాణిలో మాట్లాడి శాఖ అందించే ఎక్స్గ్రేషియాను వెంటనే బాధిత రైతు కుటుంబాలకు అందజేయాలని ఆదేశించారు.ఎక్స్‌గ్రేషియా అందే వరకు కుటుంబానికి అండగా ఉండి సహాయం చేస్తానని ఆర్థిక భరోసా కల్పించారు. రాజకీయాలకతీతంగా రైతుల నష్టపోయిన అనుక్షణమే ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జెన్నారెడ్డి వివేక్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కట్ట మల్లారెడ్డి, కళ్లెం కృష్ణారెడ్డి, కాంగ్రెస్ మండల నాయకులు ఉప్పుల పాపయ్య, మెంచు చక్రయ్య భూరెడ్డి సంజీవరెడ్డి, దరిపెల్లి వీరన్న,ఇరుగు కిరణ్,అనంతుల శ్రీనులి యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పసుల అశోక్‌యాదవ్,అలుగునూరు గ్రామ శాఖ అధ్యక్షులు బంటు క్రాంతి, గ్రామ కాంగ్రెస్ నాయకులు కుశల, గుండగాని సైదులు,బంటు గణేష్,కోల శివ, గోరంట్ల శ్రీను,కోల నరేష్ తదితరలు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-మిర్యాలగూడ

చిన్ననాటి మధుర స్మృతులను నెమర వేసుకుంటూ మిర్యాలగూడ పట్టణంలోని నవోదయ పాఠశాల 1995-96 పదోతరగతి పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. పదో తరగతి విద్యనభ్యసించి 30 ఏండ్లు గడుస్తున్న సందర్భంగా విద్యార్థులు స్థానిక వైష్ణవి గ్రాండ్ ఫంక్షన్ హాల్లో కలుసుకోవాలని నిర్ణయం తీసుకొని నిర్వహించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. విద్యార్థులందరూ ఆటపాటలతో అలరించారు. సమ్మేళనంలో నాటి జ్ఞాపకాలను ఒకరితో మరొకరు గుర్తు చేసుకుంటూ ఎంతోగానో సంతోషంగా గడిపారు. అదే విధంగా నేడు తాము వ్యాపారము, ఉద్యోగము, వివిధ హెూదాలలో ఉన్న స్థితిగతులపై తెలుపుకున్నారు. తమ పిల్లల విద్యా ఉద్యోగం సంపాదన పై కూడా పలువురు తెలియజేయడం విశేషం. ఈ సందర్భంగా అప్పటి నవోదయ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్ సూరే వెంకటేశ్వర్లు, అప్పటి ఉపాధ్యాయులు బిక్షపతి, జి వెంకట్ రెడ్డి, ఏవెంకట్ రెడ్డి, శివాజీ, లక్ష్మీ, సత్యనారాయణలను ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఆత్మీయ సమ్మేళన నిర్వాహకులు బెజవాడ ప్రవీణ్ కుమార్, ఆరిఫ్‌అలీ (కేజీఎన్ గ్రాఫిక్స్) జాజా ప్రభాకర్, పేలపోలు కవిత, ఎల్ఐసి శ్రీనివాస్, గంధం జగదీష్ తో పాటు గౌస్ అలీ(ఆర్ఎంపి) ఎండి జహంగీర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

ప్రేమేందర్ రెడ్డి గెలుపునకు కృషి చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం పోరాడే బీజేపీ శాసనమండలి అభ్యర్థి గుజ్జల ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాలని మాజీ మంత్రి, బీజేపీ రాష్ట్ర నాయకులు ఈటల రాజేందర్ కోరారు. ఆదివారం స్థానిక ఎంవిఆర్ కన్వెన్షన్‌లో పట్టభద్రుడు ఆత్మీయ సమ్మేళనం డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి గెలుపు కోసం అందరూ సమిష్టిగా కృషి చేయాలని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఆయన జాతీయవాది నిస్వార్థపరుడు గెలిచి శాసనమండలికి వెళ్తే మన సమస్యలు నెరవేరుతాయన్నారు. మొదటి ప్రాధాన్యత ఓటు ఒకటో నెంబర్ పేరులో ఉన్న గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీలు నారపరాజు రామచంద్ర రావు ఏబిఎస్ రెడ్డి ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్, గార్లపాటి వెంకటయ్య మాజీ డిప్యూటీ మేయర్. సుభాష్ చంద్ర జీ, నాయకులు సాదినేని శ్రీనివాస్, గూడూరు శ్రీనివాస్, రేపాల పురుషోత్తం రెడ్డి, బంటు సైదులు, తుమ్మలపల్లి హనుమంత రెడ్డి, కరుణాకర్, సుధాకర్, సత్య ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



రసాయన ఎరువులతో భూసారం క్షీణత

- వ్యవసాయ నిపుణులు డాక్టర్ పురుషోత్తంశర్మ

నవతెలంగాణ-చౌటుప్పల్

రసాయన ఎరువుల వాడకం వల్ల భూసారం కోల్పోతూ పంట దిగుబడులు కూడా కోల్పోతున్నారని వ్యవసాయ నిపుణులు డాక్టర్ పురుషోత్తంశర్మ తెలిపారు. ఆదివారం పట్టణకేంద్రంలోని జీఎస్.రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో భారత్ సేవా సహకార ఫోరం ఆధ్వర్యంలో బీటీ విత్తనాల వాడకం, సేంద్రీయ ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సేంద్రీయ విధానం ద్వారా సాగుచేయడం వల్ల పెట్టుబడుల ఖర్చు తగ్గించి, భూసారాన్ని పెంచుకోవచ్చని తెలిపారు. బీఎస్ఎస్ఎఫ్ ప్రిసిడింగ్ కౌన్సిల్ మెంబర్ బొబ్బిళ్ల మురళి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ వెన్‌రెడ్డి రాజు, బీఎస్ఎస్ఎఫ్ ఛైర్మన్ బసవరాజు, సింగిల్‌విండో వైస్‌ఛైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్, పవన్, బద్దం పాండురెడ్డి, బత్తుల శంకర్, తొర్పునూరి బాబుగౌడ్, ఢిల్లీ శేఖర్‌రెడ్డి, సుధాకర్‌శర్మ, రఘునందన్‌రెడ్డి, రమేశ్, బీఎన్.రెడ్డి, చింతల వెంకట్‌రెడ్డి, విఘ్నేశ్వర్, కుమార్, మోహినోద్దీన్, రైతులు పాల్గొన్నారు.

పెండింగ్ క్లయిమ్స్ విడుదల చేయాలి

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

అసంఘటిత రంగంలో పనిచేస్తున్న భవన నిర్మాణ కార్మికులకు నూతనంగా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన తంబు విధానని రద్దుచేసి పాత పద్ధతినే గుర్తింపు కార్డులు వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఉజ్జిని రత్నాకర్ రావు, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పోచంపల్లి మున్సిపాలిటీ కేంద్రంలోని తాపీ సంఘం భవన ప్రారంభోత్సవానికి రత్నాకర్ రావు మరియు ఎండీ ఇమ్రాన్ ముఖ్యఅతిథిగా హాజరై శిలా పలకాలను ఆవిష్కరించి ప్రారంభించి మాట్లాడారు. చాలామంది కార్మికులకు రేషన్ కార్డులు లేనందున నూతన లేబర్ కార్డులు రావడం లేదని కావున ప్రభుత్వ వెంటనే నూతన రేషన్ కార్డులు ఇవ్వాలని, 60 ఏళ్ళు వయస్సు పైబడిన భవన నిర్మాణ కార్మికులకు నెలకు రూ.6వేల పెన్షన్ ఇవ్వాలని, పెండింగ్లో ఉన్న క్లెయిమ్స్ మరియు ఇతర బెనిఫిట్ బకాయిలను వెంటనే ఇవ్వాలని, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, కార్మికుల అడ్డాల వద్ద అన్ని మౌలిక వసతులు ప్రధానంగా షెల్టర్లు, మంచినీటి సౌకర్యం కల్పించాలని, ప్రమాదంలో మరణించిన భవన నిర్మాణ కార్మిక కుటుంబానికి రూ.10లక్షలు, సహజ మరణం పొందితే రూ.5 లక్షలు, పెండ్లి కానుక ఒక లక్షకు పెంచాలని, పిల్లల చదువుకు స్కాలర్షిప్ ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, నాయకులు దాసరి లక్ష్మయ్య, పోచంపల్లి మండల అధ్యక్షులు చేరాల లింగయ్య, ఉపాధ్యక్షులు దేవిగారి బాలయ్య, ప్రధాన కార్యదర్శి కొత్త నరేష్, సహాయ కార్యదర్శి రామచర్ల సందయ్య, కోశాధికారి పోతగళ్ల బాలరాజు మరియు మాజీ మండల అధ్యక్షులు పొన్నమోని ఎట్టయ్య, చేరాల పెద్ద నర్సింహా, పెద్దల యాదయ్య, ఇబ్రహీంపట్నం అంజయ్య, చెరుకు నరసింహ, సలహాదారులు చీరాల చిన్న నరసింహ, కొండమడుగు బాలయ్య, గోరికంటి బాలయ్య, జక్కి రమేష్, గుర్రు దానయ్య, నాయకులు కొండమడుగు మైసయ్య, పొన్నమోని శ్రీశైలం, చేరాల రాజయ్య, చేరాల యాదయ్య, తదితర 100 మంది భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.



5

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి

సోమవారం | మే 20 . 2024 | www.navatelangana.com



23న బాలనర్సింహస్వామి కల్యాణం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణ శివారులో గల బాలనర్సింహస్వామి దేవాలయంలో ఈ నెల 23 గురువారం జరిగే కల్యాణకరపత్రాన్ని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం క్యాంప్ కార్యాలయంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌చైర్మెన్ కోమటిరెడ్డి చిన్నవెంకట్‌రెడ్డి, పోకల దేవదాసు, మారగోని ఆంజనేయులు, జడలచిన్నమల్లయ్య, దేవస్థాన కమిటీ చైర్మెన్ కాకులరపు బొర్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికునికి గాయాలు

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల మండలం ఏపూరు గ్రామంలో బూరుగు సత్యనారాయణగౌడ్ ఆదివారం తాటి చెట్టుపై నుండి కింద జారి పడడంతో తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రున్ని చికిత్స నిమిత్తం కామినేని ఆస్పత్రిలో చేర్పించగా ఆయన్ను గౌడసంఘం మండల అధ్యక్షుడు సంజయ్‌దాసు పరామర్శించారు. అందుతున్న వైద్య సేవల గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని కోరారు. సత్య నారాయణగౌడ్ కుటుంబసభ్యులకు రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ చిట్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె వెంకన్నగౌడ్, చికిలంమెట్ల అశోక్, పురం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దల సభకు మోసగాళ్లను, దగా కోరులను పంపించొద్దు

- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండటౌన్



నిరుద్యోగుల ఉద్యోగ, ఉపాధ్యాయ,విద్యార్థుల, సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుక కావాలా ప్రశంసించే గొంతు కావాలా, కిరాయి గొంతుక, కావాలా తేల్చుకోవాలని నల్లగొండ వరంగల్ ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి పట్టభద్రులను కోరారు. ఆదివారం అయన నల్గొండ పట్టణంలోని నాగార్జున కళాశాల మేకల అభినవ్ అవుట్డోర్ స్టేడియం ,ఇండోర్ స్టేడియం, గ్రంథాలయంలోని పట్టభద్రులను కలిసి ప్రచారం చేసిన అనంతరం స్థానిక బి ఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో జడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడారు. మంచి నాయకున్ని ఎన్నుకోవాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు. 420 హామీలతో ఆరు గ్యారెంటీలతో అబద్దపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, డిసెంబర్ 9 గడువు దాటిందని, వంద రోజుల గడువు దాటిందని ,150 రోజులు అవుతున్న ఏ ఒక్క హామీని కూడా పూర్తి గా కాంగ్రెస్ ప్రభుత్వంఅమలు చేయలేదన్నారు. ఉద్యోగ అవకాశాల కోసం జాబ్ క్యాలెండర్ వేస్తామని, నోటిఫికేషన్ల ,ఇస్తామని నిరుద్యోగ భృతి ఇస్తామని, టెట్ ప్రవేశ పరీక్షకు రుసుము తీసుకోమని, ఉద్యోగులకు డీఏ, పీఆర్సీ ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క హామీని నిలబెట్టుకోలేదన్నారు. వీటిపై ప్రశ్నించే గొంతుకతో పాటు పోరాటం చేసే నాయకున్ని మండలికి పంపాలన్నారు. బీఆర్ఎస్ గెలిస్తే ప్రశ్నించే గొంతుక కావుతుందని, కాంగ్రెస్ గెలిస్తే ప్రశంసించే గొంతుకు అవుతుందని తెలిపారు. విద్యావంతులు, మేధావులు, పట్టభద్రులు, దీర్ఘంగా ఆలోచన చేసి ఓటు వేయాలన్నారు. చుక్కరామయ్య, ప్రొఫెసర్ నాగేశ్వరరావు, దిలీప్‌కుమార్,రాజేశ్వర్‌రావు వంటి మేధావులను ఎమ్మెల్సీలుగా గెలిపించిన మాదిరిగానే తనను కూడా గెలిపించాలన్నారు. సంక్షోభం తలెత్తినప్పుడు దారి చూపే నాయకుని ఎన్నుకోవాలి కానీ ప్రభుత్వానికి తొత్తుగా మారి అబద్ధాలు మాట్లాడే నాయకుని ఎన్నుకోవద్దన్నారు. పెద్దల సభకు మోసగాళ్లను దగాకారులను పంపించవద్దన్నారు. తాను అమెరికాలో ఉద్యోగం చేస్తూ తన ఆదాయం అంతా నిరుద్యోగులకు నిరుపేద విద్యార్థుల కోసం ఖర్చు చేశానన్నారు. పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవడానికి తాను పేదలకు సేవ చేయడానికి ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నానన్నారు. వ్యవసాయ నేపథ్యం ఉన్న రైతు కుటుంబం నుంచి వచ్చానని తనకు పది మంది కష్టాలు తెలుసునని తెలిపారు. రాయి ఎందో రత్నమేందో తెలుసుకో వాలన్నారు. సంబండ వర్గాలకు చేయూత నివ్వడానికి వారికి ఆసరాగా ఉండడానికి తాను నిరంతరం కృషి చేస్తానని, ఎమ్మెల్సీగా గెలిస్తే తనకు వచ్చే జీతభత్యాలు అన్నిటిని నిరుద్యోగుల కోసం పేద విద్యార్థుల కోసం ఖర్చు చేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 30 వేల ఉద్యోగాలు ఇచ్చినామని చెప్పుకుంటుందని వారు ఎప్పుడు నోటిఫికేషన్ ఇచ్చారు ఎప్పుడు పరీక్షలు పెట్టారు ఎప్పుడు ఫలితాలు ఇచ్చారు చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఇచ్చిన నోటిఫికేషన్ లకు కాంగ్రెస్ ప్రభుత్వం నియామక పత్రాలు మాత్రమే ఇచ్చిందని దీనిని గొప్పలు చేప్పుకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని ఆరోపించారు. జీవో నెంబర్ 46 ను రద్దు చేసేంతవరకు అలుపెరుగని పోరాటం చేస్తామని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో పంచాయతీ సెక్రటరీలను నియమించిందని పోలీసు ఉద్యోగాలను భర్తీ చేసిందని ట్రాన్స్‌కో ఉద్యోగులను పర్మినెంట్ చేసిందని గురుకులాలలో ఉపాధ్యాయులను నియమించిందని లైన్మెన్ పోస్టులను భర్తీ చేసిందని ఇవేకాక ప్రయివేట్‌సెక్టార్‌లో లక్షల ఉద్యోగాలు డైనమిక్ లీడర్ కేటీఆర్ కృషితో వచ్చాయన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మెన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు భువనగిరి దేవేందర్,బీఆర్ఎస్ నాయకులు రావుల శ్రీనివాసరెడ్డి కటికం సత్తయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ ఏర్పాటు ద్వారా రైతులకు రుణమాఫీ

- రాష్ట్ర ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్



రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటు ద్వారా రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తుందని, నకిలీ విత్తనాలు, ఎరువులు ఎవరైనా అమ్మినట్లయితే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని, రైతన్నల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్పు, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఆలేరు మండల కేంద్రంలో ఆదివారం నకిలీ విత్తనాలు, ఎరువుల అమ్మకాన్ని అరికట్టాలని మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గ రైతులందరూ నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వర్షాకాలం ప్రారంభమవు తున్న నేపథ్యంలో విత్తనాలు విత్తె సమయం వచ్చిందని ,ప్రతి రైతన్న కూడా నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేయాలని కోరారు. నకిలీ విత్తనాలకు తావు లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మే వారిపై కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. రైతులందరూ ఎక్కువ దిగుబడి వచ్చే విధంగా విత్తనాలు వాడాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎక్కడ నకిలీ విత్తనాలు ,ఎరువులు అమ్మడానికి వీలు లేకుండా అధికారులను ఆదేశాలు జారీ చేశారన్నారు. సబ్సిడీ పై రైతులందరికీ విత్తనాలు నువ్వులు, ఆముదాలు, మొక్కజొన్నలు, కందులు, సబ్సిడీ మీద రైతులకు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు వేసుకుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తుందన్నారు. మొన్నటిదాకా అధికారంలో ఉన్న కొందరు మంత్రులు, పార్టీలు మారి మాజీ ఎంపీలు, అధికారం పోయిందన్న అకస్మతో రాష్ట్ర ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోరుతూ ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ప్రజా పాలన ద్వారా ఇద్రరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డులు, పెన్షన్ల కొరకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. రేషన్ కార్డుకు సంబంధం లేకుండా ఆరోగ్యశ్రీ పథకం అమలయేల రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. రైతన్నలకు యంత్ర పరికరాల కొరకు సబ్సిడీ అందజేస్తామన్నారు. ప్రతిపక్షాలు మతిభ్రమించి, అసత్య ప్రచారాలు మానుకోకపోతే రాబోయే రోజులలో మనుగడ ఉండదని హెచ్చరించారు. టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు కోరుతూ ప్రభుత్వం జిల్లాకు ధాన్యం నిల్వలకోసం ఒక ప్రాసెసింగ్ యూనిట్ పెట్టే విధంగా ప్రభుత్వం చర్యలకు శ్రీకారం చుట్టిందన్నారు. మే రెండవ వారంలోపే దాదాపు ధాన్యం కొనుగోలు పూర్తయిందని, ఎక్కడో కొంత మిగిలి ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ధాన్యం కొనుగోలు కోరుతూ జాయింట్ కలెక్టర్‌ను కలిశానని పేర్కొన్నారు. ఇటీవల వరకు జరిగిన భూముల క్రయవిక్రయాలలో సుమారు కోటి రూపాయలు విలువైన భూమిని రూ.1 లక్షకే రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని, జరిగిన అవకతవకలను తొలగించేందుకు పూర్తి స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం కొత్త ఆలోచనకు శ్రీకారం చుడుతూ వైట్ చేసుకునేలా త్వరలోనే తగు నిర్ణయం తీసుకుంటుందన్నారు. ఈ సమావేశంలో యాదగిరిగుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం, పిఎసిఎస్ డైరెక్టర్ కే సాగర్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎంఏ ఎజాస్, మాజీ ఎంపిటిసి పిక్క శ్రీనివాస్, నాయకులు తుంగ కుమార్,కుళ్ళ నరసింహులు, బీజన భాస్కర్, కుళ్ళ సిద్ధులు, ముదిగొండ శ్రీకాంత్, ఉట్కూరి సురేష్, బండ జహంగీర్, జెట్ట సిద్దులు, పర్రే రమేష్,అందే అఖిల్, ఎండి బాబా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడాస్ఫూర్తిని అలవర్చుకోవాలి

- ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి చెస్ పోటీలు విజయవంతం
- విజేతలకు బహుమతి ప్రధానం చేసిన జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్

నవతెలంగాణ-సూర్యాపేట



క్రీడల్లో గెలుపోటములు సహజమని విద్యార్థిని విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకొని గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ అన్నారు. ఆదివారం స్థానిక కిరాణా ఫ్యాన్సీ మర్చంట్స్ అసోసియేషన్ భవనంలో నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి అండర్ 7, 13, 17 బాలబాలికలకు నిర్వహించిన చెస్‌పోటీల్లో విజేతలకు ఆయన బహుమతులు ప్రదానం చేసి మాట్లాడారు. చదరంగం ఆట విద్యార్థుల మేధాశక్తిని పెంపొందిస్తుందన్నారు. ఎంతోమంది చెస్ క్రీడాకారులు తమ ప్రతిభను మెరుగు పరుచుకునేందుకు ఇలాంటి క్రీడా పోటీలు దోహదం చేస్తాయన్నారు. చెస్ క్రీడాకారులను ప్రోత్సహించి వారిలోని ప్రతిభను వెలికితీసేందుకు జిల్లా చెస్‌అసోసియేషన్ ఆధ్వర్యంలో చదరంగం పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని చెస్ లో రాణించి రాష్ట్ర జాతీయ స్థాయి పోటీల్లో జిల్లాకు మంచిపేరు తేవాలన్నారు. అనంతరం అండర్ 7 బాలికల శాన్వి కార్తీక, బాలుర విభాగంలో యజత్‌రెడ్డి, అండర్ 13 లో పలుకల విభాగంలో అనంతలక్ష్మి, బాలురవిభాగంలో కమల్ తేజ్, అండర్ 17 బాలికల విభాగంలో దివ్య భవాని, బాలుర విభాగంలో సాయి శ్రీనిత్‌రావులతో పాటు ఇతర విజేతలకు బహుమతులు,షీల్డ్‌లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో చెస్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్‌కుమార్, లయన్స్ క్లబ్ మాజీ సెక్రెటరీ బెజగం ఫని, లయన్స్ క్లబ్ మెంబర్‌షిప్ చైర్మెన్ ముద్ద భిక్షపతియాదవ్, లింగారెడ్డి, వెంకటమురళి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ కోర్సులపై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-రామన్నపేట

పదవతరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఇంటర్ కోర్సులపై మండలంలోని మునిపంపుల గ్రామంలో భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఆదివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, కవి కుక్కడపు రమేష్ అవగాహన సదస్సులో మాట్లాడుతూ పదవతరగతి విద్యార్థులను కీలకమైన మలుపుతిప్పే దశ అని ఆయన అన్నారు. పదవ తరగతి ముగిసిన తర్వాత చేరబోయే కోర్సులపట్ల అవగాహన కలిగి ఉండాలని ఆయన తెలిపారు. ఈ దశనే ఉన్నత చదువులకు కీలకంగా మారుతుందన్నారు. ఎటువైపు పోవాలో నిర్దేశిస్తుందన్నారు. చదువు ప్రతీ విద్యార్థికి నిజమైన ఆస్తి అని అన్నారు. బాగా చదివి కన్నవారి కలలు నెరవేర్చేందుకు పాటుపడాలన్నారు. భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రం ఇలాంటి మంచి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం పదవతరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన గ్రామ విద్యార్థులను విద్యానకేంద్రం ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు తొలుపునూరి చంద్రశేఖర్, బొడ్డుపల్లి వెంకటేశం, తొలుపునూరి శ్రీనివాస్,



ఉండ్రాతి నరసింహ, తాళ్లపల్లి జితేందర్, కుక్కడపు స్వామి, శిరిషల యదగిరి, గంటపాక శివ, జంపాల దినేష్, బత్తిని సందీప్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

- కస్టమర్ల సంతృప్తే .. మా సంతృప్తి: రాఘవేంద్ర హోటల్ యాజమాన్యం

నవతెలంగాణ-ఆలేరు



హైదరాబాద్-వరంగల్ హైవేపై ఆలేరులోని సాయిబాబా టెంపుల్ దగ్గర రాఘవేంద్ర ఫుడ్ కోర్ట్‌ను ఆదివారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించి మాట్లాడారు. ఆలేరు నుండి వంద మీటర్ల దూరంలో బైపాస్ వెళ్లే దారిలో రాఘవేంద్ర ఫుడ్ కోర్ట్‌లో గత సంవత్సరం వెజ్‌కు సంబంధించిన వడ, దోశ, పూరి, ఇడ్లీ, ఉప్మా, మిర్చి శాకాహార ప్యూర్ భోజనం, కూల్ డ్రింక్స్, ఐస్ క్రీమ్స్‌తో పాటూ అత్యంత నీటనెస్‌తో పార్కింగ్ సదుపాయంతో హోటల్ ప్రారంభం అయింది. ప్రస్తుతం పక్కనే నాన్‌వెజ్ ఫుడ్ కోర్ట్ రాఘవేంద్ర పేరుతో ప్రారంభమైందని తెలిపారు. ఈ ఫుడ్ కోర్ట్‌లో మటన్, చికెన్, రొయ్యలు 150 రకాల వంటలు కేవలం పది నిమిషాల సప్లై చేయబడుతుందని ఫుడ్ కోర్ట్ నిర్వాహకులు చిక్క శ్రావణ్ ,సండే ఉప్పలయ్య, పుప్పాల సత్తయ్య, కడకంచి శ్రీనివాస్, గల్ల రాజేందర్ రెడ్డి, భీమంగానే రమేష్ తెలిపారు. నాటుకోడి కర్రీ చేపల పులుసు తమ ఫుడ్ కోర్ట్ ప్రత్యేకతలని తెలిపారు. ప్రయాణికులు, స్థానికులకు సరసమైన ధరలో ఆరోగ్యకరమైన ఫుడ్‌ని అందించడం మా లక్ష్యంగా భావిస్తున్నామని చెప్పారు. తమ హోటల్‌లో పార్కింగ్ సౌకర్యం కావలసినంతగా ఉందన్నారు. ఆదేవిధంగా రాఘవేంద్ర టిఫిన్ సెంటర్లో అన్ని రకాల టిఫిన్సు లభిస్తాయని తెలిపారు. ఆర్డర్ల కోసం ఫోన్ నెంబర్ 9000989724 కు సంప్రదించాలని తెలిపారు. మినీ ఫంక్షన్ హాల్ సౌకర్యం కూడా కలదని తెలిపారు. బర్త్‌డే, గెట్ టుగెదర్ పార్టీలు నిర్వహించుకోవడానికి ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాల్సిందిగా నిర్వాహకులు శ్రావణ్ విజ్ఞప్తి చేశారు.



మెడికల్ దుకాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని ఐదో వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీహన్సీ మెడికల్ దుకాణాన్ని ఆదివారం ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ నాగులంచ వెంకటేశ్వరరావు, నాయకులు పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, గాజుల శ్రీనివాస్, దుకాణ యజమాని కప్పల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నకిరేకల్

పట్టణంలోని మూసి రోడ్డు పద్మశాలి కాలనీకి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన పెండెం యాదగిరి అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. దహన సంస్కారాలు నిమిత్తం ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

సూర్యాపేట జిల్లా బిల్డర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

- గౌరవ అధ్యక్షులుగా ఎలుగూరి పాండుగౌడ్

నవతెలంగాణ-సూర్యాపేట

సూర్యాపేట జిల్లా బిల్డర్స్ అసోసియేషన్ నూతన కమిటీ నీ ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఫంక్షన్హల్లో ఎన్నుకు న్నారు. కాంగ్రెస్ జిల్లానాయకులు కొప్పుల వేణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని నూతన కమిటీచే ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన మెటీరియల్‌తో భవన నిర్మాణాలు చేపట్టి యజమానుల మన్ననలు పొందాలని తెలిపారు. సంఘం సభ్యులు ఐక్యంగా ఉంటూ తమ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఏ సమస్య వచ్చినా తన వంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బిల్డర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా ఎల్గూరి పాండుగౌడ్, అధ్యక్షులుగా కాసర్ల చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఖమ్మంపాటి జానయ్య, కోశాధికారిగా పాతూరి మణిపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా పన్నాలఉపేందర్‌రెడ్డి, బరిశెట్టి శ్రీనివాస్, శ్రీనివాస్ సంయుక్త కార్యదర్శిగా షేక్ సలీం లచ్చే ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా బిల్డర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక సభ్యులు వరిపల్లి శంకర్,భిక్షపతి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి

- మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని స్థానిక మున్సిపల్‌చైర్మెన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జిల్లాకేంద్రంలోని టీడీపీ ఆఫీస్ పక్కన ఆధునిక సౌకర్యాలతో నూతన టెక్నాలజీతో పునర్ నిర్మించిన సంతోషిమాత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను వైస్‌చైర్మెన్ అబ్బగోని రమేష్ గౌడ్, కాంగ్రెస్ పట్టణఅధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య నిర్వాహకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన తమాట్లాడుతూ సంతోషిమాత హాస్పిటల్ నల్లగొండ పరిసర ప్రాంతంలోని పేద, మధ్యతరగతి ప్రజలకు సేవా భావంతో పనిచేస్తూ అందుబాటు ధరల్లో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలందిస్తూ మంచి వైద్య చికిత్సలు అందించాలని యాజమాన్య బృందాన్ని, ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ లతీఫ్‌ను కోరుతూ ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం సీనియర్ గైనకాలజిస్ట్ డా.ఇందిర, జనరల్ సర్జన్ డాక్టర్ నర్సింహారావు మాట్లాడుతూ తమ ఆస్పత్రిలో న్యూరో ఆర్తో గైనకాలజీ ఫిజీషియన్ సెంటర్ ఫర్ బెడ్ రీడ్ పేషెంట్లు కొరకు ప్రత్యేకమైన వైద్యనిపుణులు అందుబాటులో ఉంటారని, పేద మధ్యతరగతి వారికి అందుబాటులో ఉండే ధరల్లో కార్పొరేట్ స్థాయి వైద్యసేవలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ గైనకాలజిస్ట్ డా.అనంతరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టం కేఆర్.చారి, డాక్టర్ సురేష్‌కుమార్, వేణుగోపాల్‌రెడ్డి, డాక్టర్ రమేష్, డాక్టర్ వై రాంరెడ్డి,కౌన్సిలర్లు ఇబ్రహీం, ఇంతియాజ్, పూలశ్రీను,జమాల్‌సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి, మిర్యాలగూడ
O.S.No.354 OF 2023

మధ్యన:
మేడిది మమత and 3 others
...వాదులు
మరియు
తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్, జోనల్ ఆఫీస్, యాదాద్రి zone and another
...ప్రతివాదులు

To,
ఎవరికీ సంబంధించితే వారికి,

సదరు పైన తెలుపబడిన వాది నెం.1 కి భర్త, వాది నెంబర్లు 2 & 3 తండ్రి మరియు వాది నెం. 4 కి కుమారుడైన శ్రీ మేడిది ఆదినారాయణ గారు తేదీ. 06-01-2019 నాడు స్వర్గస్తులైనారని తెల్పుతూ, సదరు శ్రీ మేడిది ఆదినారాయణ గారికి, వాదులు చట్టపరమైన వారసులుగా ప్రకటించమని పై కోర్టు యందు కేసును దాఖలు చేసినారు. సదరు కేసు వాయిదా తేది.11-06-2024 న పై కోర్ట్ యందు కలదు. ఇట్టి విషయంలో ఏవరికైనను, ఏలాంటి అభ్యంతరములు ఉన్నచో వారు స్వయంగా కానీ, న్యాయవాది ద్వారా కానీ, సదరు వాయిదా తేది. 11-06-2024 నాడు ఉదయం గం.10.30 ని.లకు హాజరై అభ్యంతరములు దాఖలు చేసుకోవలయును, లేనిచో సదరు కేసు మీ పరోక్షంలో పై కోర్ట్ వారు తీర్మానించెదరు.

(కోర్టువారి అనుమతితో)

సం/-
మేక కుమార్ రెడ్డి
న్యాయవాది,మిర్యాలగూడ.

తేది. 20-05-2024
స్థలం: మిర్యాలగూడ.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

మరో వారం రోజుల్లో జరగనున్న వరంగల్,ఖమ్మం నల్గొండ శాసనమండలి ఉపఎన్నికల్లో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటును వినియోగించుకోవాలని సమాచార హక్కు పరిరక్షణ సమితి ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మెన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు తెలిపారు. ఆదివారం నల్గొండలోని గ్రంథాలయంలో ఏర్పాటుచేసిన పట్టభద్రుల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. మొన్నటి వరకు అసెంబ్లీ ఎన్నికలు పార్లమెంట్ ఎన్నికలు జరిగాయని,ప్రస్తుతం ఈ మూడు ఉమ్మడి వరంగల్, ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి నల్గొండ, జిల్లాల పరిధిలోని 12 జిల్లాల ఈ శాసనమండలి ఎన్నికలు జరగనున్నాయని చెప్పారు. మొన్నటి వరకు జరిగిన ఎన్నికల్లో ఈవీయంలో ఓటు వేయగా ఈసారి బ్యాలెట్ ప్రతిపాదన ఓటు వేయాల్సి ఉంటుందని చెప్పారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ప్రాధాన్యత ఓటు ఉన్న అభ్యర్థులకు ఎంతమందికైనా ఓటు వేయవచ్చని, కాకపోతే ఒకటి,రెండు, మూడు ప్రాధాన్యత క్రమంలో నెంబర్లు వేయాల్సి ఉంటుందని చెప్పారు. ఒకవేళ ఒక్క అభ్యర్థికే వేయాలనుకుంటే ఒకటి నెంబర్ వేస్తే సరిపోతుందని, అలా కాకుండా ప్రాధాన్యత క్రమంలో ముగ్గురు, నలుగురికి వేయాలనుకున్నప్పుడు తమకు నచ్చిన అభ్యర్థులకు మొదట ఒకటి, తరువాత 2, తరువాత 3 ఇలా మనం ప్రాధాన్యత బట్టి ఓటు వేయొచ్చని వివరించారు. ఎట్టి పరిస్థితుల్లో ఓటును వృథా చేసుకోవద్దని సూచించారు. జలసాధన సమితి జాతీయ అధ్యక్షులు దుశ్చర్ల సత్యనారాయణ మాట్లాడుతూ శాసనమండలి ఉపఎన్నికల్లో ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకొని చదువుకున్న వాళ్ళు మిగిలిన వారికి ఆదర్శంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సమస్త సలహాదారుడు కోట్ల రామలింగం, కమిటీ సభ్యులు అనూష, మహేష్, వెంకన్న జిల్లా గ్రంథాలయ సంస్థ సిబ్బంది నాగయ్య శ్రీను, పట్టభద్రులు తదితరులు పాల్గొన్నారు.